



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 06, ఫిబ్రవరి 2026


# స్వతంత్రుల ముసుగులో వస్తే నమ్మకండి

- అధికారం లేని ప్రత్యర్థులతో అభివృద్ధి సాధ్యమా?
- 'శీనన్న మనిషిని' అని చెప్పుకుంటే బుద్ధి చెప్పండి
- అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే : మంత్రి పొంగులేటి

2 లో..



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )-
ఎన్నికల వేళ స్వతంత్రుల ముసుగులో వచ్చే కొత్త అవతారాలను నమ్మవద్దు.. 'నాకు శీనన్న తెలుసు, ఆయనకు నేను సన్నిహితుడిని' అంటూ మీ ముందుకు వచ్చే వారు ఎవరికీ దగ్గర కాదు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పలు డివిజన్లలో నిర్వహించిన రోడ్ షోలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి
- ఫిబ్రవరి నెలాఖరుకు సీవరేజ్, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ఔట్ పేషెంట్ సేవలు మెరుగ్గా అందించేందుకు ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం
- 7 రోజుల వ్యవధిలో లిఫ్ట్ మరమ్మత్తు పూర్తి చేయాలి
- మార్చి 15 నాటికి ఎస్.టి.పి. నిర్మాణం పూర్తి
- ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో ఆసుపత్రి సిబ్బంది హాజరు
- ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, పెండింగ్ పనులపై వివిధ విభాగాల వైద్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

2 లో..

ఖమ్మం, సూర్య బ్యూరో



ఖమ్మం జనరల్ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

## దళారీ వ్యవస్థకు స్వస్తి సుపరిపాలనకు నాంది

- శరవేగంగా సంస్కరణలను చేపట్టిన తాసిల్దార్
- ఆరు నెలల పాలనలో మార్పు చూపించిన తాసిల్దార్ వెంకటేశ్వర్లు

2 లో..



## ప్రజల మనిషిగా కాసాని పద్మ

- 8వ వార్డులో ఆత్మీయ ప్రచారం
- చిరునవ్వుతో ఓటర్ల చెంతకు..

నేనున్నానంటూ కాసాని పద్మ భరోసా!

2 లో..



## లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పనిసరి వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్.,
- బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

2 లో..



# దళారీ వ్యవస్థకు స్వస్తి...... సూపరిపాలనకు నాంది



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )–తాసిల్దార్ కార్యాలయం అంటేనే ఫైర్వికారులకు దళారులకు శరణాలయం అని రెవిన్యూ లో ఫైలు కదలాలంటే పైసలు రాల్చాల్సిందే అనే భావన నుండి ఆరు నెలల కాలంలోనే మార్క్ పాలన చూపిస్తూ శిధిలవస్థకు చేరుకున్న కార్యాలయ అంతర్భాగాన్ని ఆధునికరించడంతోపాటు పాలనలో ప్రక్షాళన గావిస్తూ దళారులకు ఫైరువికారులకు చెక్కు పెడుతూ లబ్ధిదారులకే నేరుగా సేవలను అందిస్తూ సూ పరిపాలనకు నాంది పలికారు భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు. గత ఏడాది జులై నెల నుండి డిప్యూటీ తాసిల్దార్ హోదా నుండి తాసిల్దారుగా బాధ్యతలు తీసుకున్న ధనియాల వెంకటేశ్వర్లు తనకొచ్చిన అవకాశాన్ని నిస్వార్ధంగా సద్వినియోగం చేస్తూ తనపై ఉన్నతాధికారుల ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ అర్జీ దారుల నుండి శభాష్ అనిపించుకుంటూ ఉన్నతాధికారుల ప్రశంసలను పొందుతున్నారు. గడిచిన ఆరు నెలల కాలంలోనే 75 మంది పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించడంతోపాటు 679 నూతన తెల్ల రేషన్ కార్డులను పారిదర్శకంగా విచారణ చేపట్టి నిజమైన అర్హులకు అందించారు. అంతేకాకుండా మరో 900 కుటుంబాలకు అదనపు కుటుంబ సభ్యులను చేర్పించి రేషన్ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపారు.

**లోపల మరమ్మతులు బయట సంస్కరణలు......!**

శిధిలవస్త్రకు చేరుకున్న కార్యాలయాన్ని తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన ధనియాల వెంకటేశ్వర్లు అక్కడితో ఆగకుండా సిబ్బంది స్థానాలను సైతం ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసి అద్దిదారులకు సులభ పద్ధతిలో సేవలు అందే విధంగా చర్యలు చేపట్టారు. కార్యాలయ అంతర్భాగంలో మార్పులు చేర్పులతో పాటు వెలుపల సు పరిపాలనకు ఆటంకంగా నిలుస్తున్న ఫైరువుకారులకు దళారులకు చెక్ పెడుతూ నేరుగా లబ్ధిదారులకే చరవాణి ద్వారా సమాచార అందిస్తూ ప్రజలకు తాసిల్దార్ కార్యాలయానికి అడ్డుగోడగా నిలుస్తున్న దళారీ వ్యవస్థను రూపుమాపారు.

**– పారిదర్శకంగా భూసేకరణ....**

భూ సమస్యల పరిష్కారానికి భూభారతి కోసం 67 మంది అగ్గి పెట్టుకోగా పారిదర్శకంగా విచారణ చేపట్టి 33 మంది నిజమైన అర్హులకు న్యాయం జరిగే విధంగా చర్యలను చేపట్టారు అంతేకాకుండా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన అభివృద్ధిలో భాగంగా మాడవీధుల విస్తరణ కోసం ప్రభుత్వానికి కావలసిన 32 1/2 కుంటల భూమిని నిర్వాసితులకు అత్యున్నతమైన ప్యాకేజీ అందించి భూసేకరణ చేయడంతో పాటు కావలసిన ప్రక్రియలను శరవేగంగా పూర్తి చేసి ఇప్పటికే దేవస్థానానికి ఆ భూమిని అప్పచెప్పారు. అంతేకాకుండా 78 కుటుంబాల నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పట్టణంలో అత్యంత ఖరీదైన రెండు ఎకరాల 34 గుంటల భూమిని అందించేందుకు సిద్ధం చేశారు. ఉన్నతాధికారుల సూచనలను ఆదేశాలను తూచా తప్పకుండా ఎటువంటి నిర్వాసితులకు న్యాయం చేయటంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తన మార్క్ చూపించారని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు అని చెప్పాలి.

**– ఉత్సవాల నిర్వహణలో కీలక పాత్ర.........**

దక్షిణ అయోధ్యగా విరుజల్లుతున్న భద్రాచలం తాసిల్దారి విభాగం అంటేనే శ్రీరామనవమి ముక్కోటి ఉత్సవాలలో కీలక భాగస్వామ్యం ఉన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అత్యంత ప్రతిష్టాత్మకమైన ముక్కోటి ఉత్సవాల విజయవంతంలో పంచాయతీ ఇరిగేషన్ ఆరోగ్య శాఖలను సమన్వయం చేసుకుంటూ యాత్రికులకు సకల సౌకర్యాలు కల్పించి ఉత్సవాల విజయవంతంలో కీలకపాత్ర పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న ఏరు పండగ నదిహారతి కార్యక్రమాలలో కలెక్టర్ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ ఆ ప్రక్రియ విజయవంతంలో శభాష్ అనిపించుకున్నారు. ఓవైపు విద్యార్థుల కే గాని లబ్ధిదారులకే గాని సకాలంలో సర్టిఫికెట్లను జారీ చేస్తూ ప్రజలకు రెవిన్యూ వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందిస్తూనే విపత్తుల వచ్చిన ఉత్సవాలు జరిగిన ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన మార్క్ పాలనను అందిస్తూ ప్రజల సమస్యల పరిష్కారాలకు అంకితభావంతో నిరంతరం కృషి చేస్తూ భద్రగిరిలో ధనియాల ప్రత్యేక అధికారిగా గుర్తింపు పొందారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలి



జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో గురువారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఆసుపత్రి వైద్య అధికారులు, మున్సిపల్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం ఆసుపత్రిలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ పద్దతిలో వెంటనే మార్పు రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెండు వారాలకు ఒకసారి ఆసుపత్రి పని తీరుపై ఖమ్మం మున్సిపల్ కమీషనర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రిలోని 10 స్పెషల్ రూమ్ మరమ్మత్తు పనులు మునిసిపల్ కార్పోరేషన్ ద్వారా చేపట్టి 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి అవసరాల కోసం ప్రస్తుత వాటర్ సంప్ సరిపోవడం లేదని, మరో 200 కేఎల్ సామర్థ్యంతో కూడిన సంప్ నిర్మించాలని అన్నారు. వర్షా కాలం ముందే ఆసుపత్రి భవనం నుండి ఎక్కడా వాటర్ లీకేజి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎస్.టీ.పి. పెండింగ్ నిర్మాణ పనులను మరొక కాంట్రాక్టర్ తో చేపట్టి మార్చి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి 11 నాటికి బయో మెడికల్ ఇంజనీర్ తాత్కాలికంగా నియామకం చేపట్టాలని, ఆసుపత్రి కోసం అవసరమైన సామాగ్రి కొనుగోలుకు అందించిన ప్రతిపాదనలు ఫాలో అప్ చేస్తూ త్వరగా ఆసుపత్రికి చేరేలా చూడాలని, టిఫ్ఫా స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత 3 నెలలుగా జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అత్యంత క్లిష్టమైన హై రిస్క్ కేసులను గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేసిన తర్వాత ఆ కేసులను ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, మునిసిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, వివిధ విభాగాల వైద్య అధికారులు, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి



**ఖమ్మం, సూర్య బ్యూరో** లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి,



ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, డిస్ట్రిక్ట్ టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాజేందర్, ఏదులాపురం టౌన్ ప్లానింగ్ అధికారి, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, డీఈ ఇరిగేషన్ కే. రాజేష్, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, శ్వేత, అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్రుల ముసుగులో వస్తే నమ్మకండి

రాజకీయ లబ్ధి కోసం సొంత మనుషులమని చెప్పుకునే వారి పట్ల కార్యకర్తలు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

**– అధికారం లేని వారికి ఓటెందుకు?**

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. "ప్రభుత్వం మనది, అధికారం మనది. అభివృద్ధి చేసే సత్తా కూడా మనకే ఉంది. కనీసం అధికారం చేతిలో లేని ప్రత్యర్థులు ప్రజలకు ఏం చేస్తారు? వారు ఏ విధంగా అభివృద్ధిని తీసుకువస్తారు?" అని అన్నారు. అభివృద్ధి చేయాలన్నా, నిధులు తేవాలన్నా అది అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు.

**– ఇండ్లు ఇచ్చేది నేనే.. పట్టాలు ఇచ్చేది నేనే**

గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖలు తన వద్దే ఉన్నాయని గుర్తు చేస్తూ, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే అధికారం తనకు ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం మన దగ్గర ఉన్నప్పుడు ప్రత్యర్థుల మాటలకు తావులేదని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

**– సైనికుల్లా కదలండి..**

కాంగ్రెస్ – సీపీఎం కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒక్కో కార్యకర్త రేవంత్ రెడ్డిలా, పొంగులేటిలా మారి విపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. స్వతంత్రుల ముసుగులో వస్తున్న మోసకారి శక్తులకు ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి, కొత్తగూడెంపై హస్తం జెండా ఎగురవేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# ప్రజల మనిషిగా కాసాని పద్మ:





అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపల్ ఎన్నికల వేళ అశ్వారావుపేట 8వ వార్డులో ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరుకుంది. వార్డు అభ్యర్థి కాసాని పద్మ తనదైన శైలిలో ప్రజల మధ్యకు వెళ్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ముఖంపై చెరగని చిరునవ్వుతో, ప్రతి ఇంటి గడప తొక్కుతూ ఆమె సాగిస్తున్న యాత్ర ఓటర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

**– ఆత్మీయ పలకరింపుతో జనాలను ఆకట్టుకుంటున్న వైనం**

ప్రచారంలో భాగంగా కాసాని పద్మ ఓటర్లను కలుస్తున్న తీరు ముచ్చటగా కనిపిస్తోంది. నేనున్నానంటూ భరోసా ఇస్తూ, నన్ను గెలిపించండి అంటూ ఆమె అభ్యర్థిస్తున్న విధానం ప్రజలకు ఎంతో నచ్చుతోంది. ఆడంబరాలకు పోకుండా, ఒక ఇంటి ఆడబిడ్డలా ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ ఆత్మీయతను చాటుకుంటున్నారు. ఆమె చూపిస్తున్న వినయం మరియు అందరినీ కలుపుకుపోయే తత్వం వార్డు ప్రజల్లో ఆమె పట్ల సానుకూలతను పెంచుతోంది.

**– చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజల మన్ననలు**

కాసాని పద్మ ప్రచారంలో వయసుతో సంబంధం లేకుండా అందరూ మమేకమవుతున్నారు. వృద్ధులను చూడగానే వారి వద్దకు వెళ్లి యోగక్షేమాలను ఆడుగుతూ ఆశీస్సులు తీసుకోవడం, చిన్న పిల్లలను ఎత్తుకుని ముద్దాడటం వంటి దృశ్యాలు ఆమెలోని మంచితనాన్ని చాటుతున్నాయి. చిన్న, పెద్ద, ముసలి అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా మన్ననలను పొందుతున్నారు. అభివృద్ధికి అండగా ఉంటాననే ఆమె మాటపై ఓటర్లు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

# రేపు 4, 24, 28వ వార్డుల్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

**ఏదులాపురం సూర్య (మేజర్ న్యూస్ )** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు (జలగంనగర్)లో సాయంత్రం 04.00గంటలకు పర్యటించనున్నారు. 24వ వార్డు(సూర్యనగర్, చంద్రానగర్, అభయ టౌన్ షిప్)లో సాయంత్రం 05.00 గంటలకు, 28వ వార్డు(శాబాదు నగర్, మారుతి నగర్, శ్రీరామ్ నగర్)లో సాయంత్రం 06:00 గంటలకు ఆయన ప్రచారం నిర్వహిస్తారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా జరిగే ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో 49 రోడ్డు ప్రమాదాలు జరగగా 17 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో మరొక్క ప్రాణం పోకుండా తక్షణమే అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ప్రమాదాల వివరాలను సమీక్షిస్తూ, ప్రమాదాలకు దారి తీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల మరమ్మతుల కోసం ప్రత్యేకంగా రోడ్డు రిపేర్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేయాలని, రహదారుల మరమ్మతులకు అవసరమైన సామాగ్రి, పనిముట్లు, వనరులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే గుంతలు, దెబ్బతిన్న రహదారులు, సూచికల లేమి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, రహదారి భద్రత అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు, చిత్రాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్సీసీ విద్యార్థుల ద్వారా హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలపై క్రమం తప్పకుండా నివేదికలు అందించాలని, ఎక్కడైనా రక్త కొరత ఉన్నట్లయితే వెంటనే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాలు జరిగిన అత్యవసర సమయాల్లో బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా వైద్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని, ఎక్కడ సిగ్నల్ లైట్లు అవసరమో, డైవర్షన్లు, డివైడర్లు, ప్రమాద సూచికలు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు వివరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులపై చేపడుతున్న మరమ్మతులు, కనెక్టివిటీ రహదారుల పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ , ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో నిర్ణీత కాలపరిమితిలో తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్, అనుమతులు, ఇతర సాంకేతిక చర్యలు వేగంగా చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డిఈ నాగేశ్వరరావు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అనుకున్న లక్ష్యాలను గడువులోపే పూర్తి చేసుకోవాలి



– భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా అనుకున్న లక్ష్యాలను గడువులోపే పూర్తి చేయాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా గుండాల ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ 2.0 జనవరి 28 నుండి ఏప్రిల్ 14 వ తారీకు వరకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో క్షయ వ్యాధి రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని రక్తనమునాలను సేకరించాలని వైద్య సిబ్బందికి సూచించారు. సర్పంచులు ప్రతి నెల అంగన్వాడి కేంద్రాలను, పాఠశాలలను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పిల్లల బరువు, ఎత్తు చూడాలని వారికి పౌష్టికాహారం అందుతుందా లేదా గమనించి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పాడి పరిశ్రమ ఏర్పాటు చేసుకోవాలని పశువులకు టీకాలు వేయించాలని అన్నారు. పశువుల గణన పూర్తిస్థాయిలో ఉండాలని వాటికి కావలసిన గ్రాసం రైతులే పండించుకునే విధంగా అవగాహన కల్పించాలని పశు వైద్యాధికారులకు సూచించారు. పత్తి, వరి, మొక్కజొన్న తో పాటు తక్కువ కాలంలో అధిక లాభాలను ఇచ్చే మునగా కూరగాయల సాగు చేసుకోవాలని సూచించారు. 10 వ తరగతి,ఇంటర్, డిప్లమా చదివి ఉపాధి లేక ఖాళీగా ఉన్న యువతకు వేతనంతో కూడిన ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మండలంలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని అన్నారు. స్థానిక అడవులలో లభించే అటవీ ఉత్పత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో, పాఠశాలల్లో మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం ఉండాలని, ఎప్పటికప్పుడు ఆయా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 14 వ తారీకు వరకు ఉంటుందని అప్పటివరకు 100 శాతం లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. వైద్యశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నాగలక్ష్మి, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం, సిపిఓ సంజీవరావు, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణ కుమారి లెనినా, జిల్లా పశు వైద్య శాఖ అధికారి వెంకటేశ్వరరావు, సిడిపిఓ మంగతార, తహసిల్దార్ ఖాసీం, ఎంపీడీవో బాలరాజు, వైద్యాధికారి మనీష్ రెడ్డి, సుదీప్, సర్పంచులు, ఆశాలు, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో మళ్లీ గంజాయి పట్టివేత



**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్):–** తాజాగా ఒరిస్సా రాష్ట్రం నుంచి హైదరాబాదుకు కారులో 15.070 కేజీల ఎండు గంజాయి తరలిస్తుండగా భద్రాచలం ఆర్టిఓ కార్యాలయం వద్ద ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గురువారం పట్టుకున్నారు. ఎంత పటిష్టమైన నిఘా వ్యవస్థ ఉన్నప్పటికీ గంజాయి స్మగ్లర్స్ ఏదో ఒక త్రో వలో గంజాయిని అక్రమంగా తరలిస్తూనే ఉన్నారు. దొరుకుతే దొంగ లేకుంటే 'దొర 'తరహాలో గంజాయి స్మగ్లింగ్ ఆగక సాగుతూనే ఉంది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంటు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి భద్రాచలం లో ఆర్టీవో కార్యాలయంవద్ద వాహనాల తనిఖీ చేపట్టారు.. ఒరిస్సా,వయా చింతూరు మీదగా అనుమాన స్పందశీ గా వస్తున్న ( టి జి 08హెచ్ క్యూ 9088 ) గల కారును తనిఖీ చేయగా అందులో 15. 070 కేజీల అక్రమ గంజాయి లభ్యమైందని అధికారులు తెలిపారు.. తదుపరి విచారణలో గంజాయిని ఏ 1గా రఘు విష్ణు తండ్రి గోవర్ధన్, రంగారెడ్డి జిల్లా,ఏ 2గా శేఖర్ రామ్, తండ్రి పోకర్ రామ్, జోధాపూర్ రాజస్థాన్లుగా గుర్తించారు.. వీరు అక్రమ గంజాయి ఒడిస్సా రాష్ట్రం నుండి హైదరాబాదుకు తరలిస్తూన్నట్లు తెలిపారు..నిందితుల నుంచి కార్ తోపాటు ఇద్దరు

నిందితులు, 2 సెల్ ఫోన్లను, రూ.10,73 వేల500 నగదును సీజ్ చేసి భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు చెప్పారు.. ఈ తనిఖీలలో కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, హరీష్, వీరబాబు,ఉపేందర్ లు ఉన్నట్లు అధికారులు చెప్పారు.గంజాయిని పట్టుకున్న టీం ను ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్, జి జనార్దన్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ ఈ ఎస్ కే తిరుపతి అభినందించారు.. గంజాయి కి సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు..

# చౌక దుకాణాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలపై ఆకస్మిక తనిఖీలు

### – ట్రైనిఅసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వాపురం మండల పరిధిలోని పావులపల్లి, మిట్టగూడెం, జగ్గారం, అశ్వాపురం గ్రామాల్లో ఉన్న చౌక దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లతో పాటు మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ట్రైనిఅసిస్టెంట్ కలెక్టర్ తహసిల్దార్ సౌరబ్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చౌక దుకాణాలలో రేషన్ సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, రేషన్ కార్డుల వివరాలను ఆయన పరిశీలించారు. రేషన్ తీసుకుంటున్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సరుకులు సకాలంలో అందుతున్నాయా, నాణ్యత ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో సరుకులు అందిస్తున్నట్టు గుర్తించారు. అనంతరం చౌక దుకాణాల నిర్వాహకులు లబ్ధిదారులకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇదే విధంగా బాధ్యతాయుతంగా సేవలు కొనసాగించాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అక్రమాలు, లోపాలు లేవని ఆయన స్పష్టం చేశారు.

అలాగే మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



# మహా శివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ



మణుగూరు ఆర్ సి : మహా శివరాత్రి పురస్కరించుకుని మణుగూరులోని కాకతీయుల కాలంనాటి శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో జరిగే కళ్యాణ మహోత్సవాల వాల్ పోస్టర్లను గురువారం తహశీల్దార్ అద్దంకి నరేశ్ ఆవిష్కరించారు. సుందరీదేవి సతీసమేతంగా కన్నుల పండువగా జరిగే కళ్యాణ మహోత్సవమును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవస్థానం ఆలయ నిర్వహణ అధికారి ఎన్ శేషయ్య కోరారు. పట్టణంలోని పాత మణుగూరులో స్వయంబుగా వెలసిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానము ఈఓ ఎన్ శేషయ్య ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో వాల్ పోస్టర్లు, పాంప్లెట్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 శనివారం నుండి 16 సోమవారం వరకు మహాశివరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతాయని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి, అనంతరం ద్విలింగాలను దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ కారం రామారావు, శ్రీవిద్య విద్యా సంస్థల డైరెక్టర్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, మల్లిడి లాలయ్య, మల్లిడి భాస్కర్, ఆలయ సిబ్బంది శ్రీనివాస రాజు, శ్రీను, ఆలయ అర్చకులు, మాజీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– గురువారం నాడు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరడెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే జేఏసీ సదస్సును జయప్రదం చేయండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 12న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ నేడు టేకులపల్లి జేఏసీ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జరిగిన ఐఎఫ్ టి యు ఏరియా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు బడా పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చే విధంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి దేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కోడులను ఉపసంహరించుకునే వరకు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా ఈ 6న జరుగు సదస్సుకు సింగరేణి గ్రామపంచాయతీ హమాలీ, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర సంఘటిత అ సంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడు బిచ్చు, బోడ మంచ, కానుగుల వెంకన్న, గుగులోతు రామారావు, మేకల వినోదు, కత్తుల ఎర్రయ్య, రత్నాచారి, బానోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ డిఎంహెచ్ఓ రాథోడ్



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూ॥)– మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి డాక్టర్ డిఎంహెచ్ఓ తుకారాం రాథోడ్ ఆకస్మికంగా సందర్శించి హాస్పిటల్ లోని మందుల గదిని తనిఖీ చేసి రికార్డులను క్షుణంగా పరిశీలించారు. ఆస్పత్రి స్టాఫ్ తో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ... హాస్పటల్ కు వచ్చే రోగస్తులను వైద్యాధికారి పరిశీలించిన తరువాతనే ఇంజక్షన్ వెయ్యాలి అనవసరంగా రోగస్తులకు ఇంజక్షన్స్ సెలైన్స్ బాటిల్స్ పెట్టరాదని హెచ్చరించారు. తదనంతరం 108 వాహనంలోని పరికరాలను పరిశీలించి 108 సిబ్బంది పైలెట్ శ్రీ హర్ష, ఈయంటి ఆకాష్ లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాలు సంఘమిత్ర, డాక్టర్ రేవంత్, స్టాఫ్ నర్స్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహం నేరం

### భవిష్యత్తును నాశనం చేసే సామాజిక దురాచారం : ఎంపీడీవో ముత్యాలరావు




అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్ –బాల్య వివాహాల నిర్మూలన కోసం సమాజం మొత్తం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని అశ్వాపురం మండల ఎంపీడీవో ముత్యాలరావు అన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించనున్న అవగాహన సదస్సుల నిమిత్తం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు వెళ్లే ప్రచార రథాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు మాట్లాడుతూ, బాల్య వివాహం చట్టపరంగా నేరమని, చిన్న వయసులో వివాహం చేయడం వల్ల బాలబాలికలు అనేక శారీరక, మానసిక, సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, చిన్న వయసులో గర్భధారణ వల్ల తల్లీ–బిడ్డల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహం చేసుకున్న వారికి మాత్రమే కాకుండా, ఆ వివాహాన్ని ప్రోత్సహించిన వారు, నిర్వహించిన వారు కూడా నేరస్థులేనని పేర్కొన్న ఆయన, బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. చట్టం ప్రకారం స్త్రీలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాల్సి ఉంటుందని, ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే చిన్న వయసులో వివాహం చేయడం వల్ల హార్మోన్ల లోపం, శారీరక ఎదుగుదల లోపం, భవిష్యత్తులో పుట్టే పిల్లలు ఆరోగ్య సమస్యలతో బాధపడే ప్రమాదం ఉందని ఆయన వివరించారు. విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సి రావడం, ఆర్థికంగా వెనుకబడిపోవడం, కుటుంబ బాధ్యతల భారంతో బాల్యం నలిగిపోవడం వంటి దుష్పరిణామాలు బాల్య వివాహాల వల్ల కలుగుతాయని అన్నారు. ఈ ప్రచార రథం ద్వారా గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించి బాల్య వివాహాలను అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూడీసీ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, యాక్షన్ టీం మొబిలైజర్ జ్యోతి, మౌనికఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి వెంకన్న బాబు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –స్థానిక ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ను ఇల్లందు డిఎస్పి యు. వెంకన్న బాబు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని వివిధ రికార్డులను ఆయన సవివరంగా పరిశీలించారు. స్టేషన్లో నిర్వహిస్తున్న కేసుల పురోగతి, రిజిస్టర్ల నిర్వహణ, ఫిర్యాదుల నమోదు విధానం తదితర అంశాలపై డీఎస్పీ సమీక్ష చేపట్టారు. అలాగే సిబ్బంది పనితీరుపై ఆరా తీసి, విధి నిర్వహణలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సత్యనారాయణ, స్థానిక ఎస్సై సోమేశ్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన నిలిచిన పోరాటం

**- 17వ వార్డులో శ్యామల విజయం అనివార్యం**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 5 :**

మున్సిపాలిటీ రాజకీయాలు ఈసారి ఉత్కంఠభరిత మలుపు తిరుగుతున్నాయి.కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజల జీవితాలతో ముడిపడిన సమస్యలను ముందుకు తెచ్చి, సామాజిక న్యాయాన్ని రాజకీయ అజెండాగా మార్చుతున్నది లిలికమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) మద్దతుతో బలపరిచిన భారత్ రాష్ట్ర సమితి అభ్యర్థిత్వం. సేవే లక్ష్యం... పోరాటమే మార్గం17వ వార్డు నుంచి కారు గుర్తుపై బరిలో నిలిచిన కనపర్తి శ్యామల కేవలం ఒక రాజకీయ అభ్యర్థి మాత్రమే కాదు, పేదల బాధను ప్రత్యక్షంగా చూసిన జీవన అనుభవం ఆమెను రాజకీయ శక్తిగా మార్చింది. ఆమె కుటుంబం ఎప్పటినుంచో ప్రజాసేవకు అంకితమై ఉండటం, భర్త సహకారం, అలాగే సీనియర్ నాయకుడు సండ్ర వెంకటవీరయ్య ఆశీస్సులు , ఇవన్నీ శ్యామల పోరాటానికి బలంగా నిలుస్తున్నాయి. స్వల్ప ఓటమి నుంచి గట్టి పోరాటానికిగత ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయినప్పటికీ,ఆమె వెనక్కి తగ్గలేదు. విక్రమార్కుడిలా ప్రజల కోసం మళ్లీ కదనరంగంలోకి దూకింది. ఈసారి మాత్రం పరిస్థితులు మారాయి ,ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తిఅభివృద్ధి పేరుతో నిర్లక్ష్యానికి గురైన పేద వర్గాలు మహిళా నాయకత్వంపై పెరుగుతున్న నమ్మకం,ఇవన్నీ శ్యామల విజయానికి అనుకూలంగా మారు తున్న రాజకీయ సమీకరణాలు. సానుభూతి కాదు ఇది ప్రజల తిరుగుబాటు ఓటువార్డులో వినిపి స్తున్న స్వరం ఒక్కటే ఇక మాటలు కాదు, పని చేసే నాయకురాలు కావాలి!"ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకునే విధానం ,అధికారుల చుట్టూ తిరగకుండా పోరాడే ధైర్యం,ఇవి శ్యామల ని మిగతా అభ్యర్థుల నుంచి వేరు చేస్తున్నాయి. కారు గుర్తుపై ఓటు అంటే – పేదల హక్కులపై ముద్ర!ఈ ఎన్నిక కేవలం ఒక వార్డు కోసం కాదు...ప్రజాస్వామ్యంలో పేదల స్వరం గెలిచే పోరాటం. శ్యామల విజయం అంటే ,అధికార అహంకారానికి చెంపపెట్టు. నిజమైన సేవకు ప్రజల మద్దతు. 17వ వార్డు ప్రజలు ఈసారి చరిత్ర రాయడానికి సిద్ధంగా ఉన్నారు.కారు గుర్తుపై ఓటేసి ప్రజల మహిళను గెలిపించే ందుకు వార్డు ప్రజలు సిద్ధమవుతున్నారు.

# ఆరో వార్డులో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**-కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం**





**వైరా సూర్య ఆర్సి :-**

వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6-వార్డు లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఆరోవవార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న డాక్టర్ కాపా చంద్రకళ గెలిపి ఆశయంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు..ఈ సందర్భంగా వారు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు..ఈ ఎన్నికల్లో చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.. అధికార పార్టీకి అండగా నిలవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు గత పది సంవత్సరాలుగా బీర్ ఎస్ పార్టీ ప్రజలు మోసం ఇచ్చిందని ప్రతి పథకంలో అవినీతి రాజ్యమేలుందని కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలుగా ప్రజలతో మమేకమవుతూ అనేక సంక్షేమ పథకాల అమలుపరుస్తూ ప్రజలకు దగ్గర మనల్ని పొందుతుందని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందు ందని ఈ సందర్భంగా పేర్కొన్నారు అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అంటే అభివృద్ధిని ఆయన సందర్భంగా పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు ఈ మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డులు గెలుచుకొని మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవాలని శ్రేణులకు సూచించారు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రచారంలో 12 వార్డులో దూసుకుపోతున్న మాదినేని సునీత

**వైరా సూర్య ఆర్ సి:--**



వైరామున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని సిపిఎం పార్టీ సిపిఐ పార్టీ బలపరిచిన మాదినేని సునీత 12 వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు ప్రచారలో ఆమెకు మంచి స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా ముందడుగు తో సేవ అనేది మాటల్లో కాదు ఆచరణ చూపించాలని నమ్మకంతో ప్రజల మధ్య జీవిస్తూ ప్రజల కోసమే పనిచేస్తూ ఇప్పుడు ప్రజల ఆశీస్సులతో ఎన్నికల ద్వారా మరింత విస్తృతంగా సేవ చేయలేని సంకల్పంతో 12 వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని మాదినేని సునీత తెలిపారు. ప్రజల ఆశీస్సులతో సేవ చేయటానికి ఒక మార్గం లభిస్తుందని ఆశతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని నన్ను ప్రతి ఒక్కరు ఆశీర్వదించి మీ పవిత్రమైన ఓట్లను కారు గుర్తుపై వేసి నన్ను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. సామాజిక కార్యకర్తగా లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవలు అందించి సేవా విలువలను ప్రవేశపెట్టాలని లక్ష్యంతో ఎన్నికల్లో పాల్గొంటున్నానని ఆమె తెలిపారు సేవ అనేది మాటల్లో కాదు ఆచరణలో చూపించాలి అనే నమ్మకంతో గత పది సంవత్సరాలుగా ప్రజల మధ్య జీవిస్తూ ప్రజల కోసమే పని చేస్తున్నాని ఇప్పుడు 12వ వార్డులో ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ ఎన్నికల ద్వారా మరింత విస్తృతంగా సేవ చేయాలనే సంకల్పంతో పోటీ చేస్తునాని మాదినేని సునీత తెలిపారు.ప్రజల ఆశీస్సులు తప్పక లభిస్తాయని 12వ వార్డు ప్రజలు విశ్వసించి మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నాను సునీత తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైరా 12వ వార్డు ఇన్చార్జులు కొత్త వెంకటేశ్వరరావు పసుమర్తి రామ్మోహన్రావు గార్లపాటి సంతోష్ గుంటుపల్లి దివాకర్ గుప్తా బచ్చు మురళీకృష్ణ కొల్లా రాంబాబు మిట్టపల్లి కిరణ్ కుమార్ కట్టా నాగేశ్వరరావు రంగా సత్య నారాయణ రంగా వాసవి మాదినేని సత్యనారాయణ మాడపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముళ్ల ప్రసాద్ కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**







ఖమ్మం కార్పొరేషన్ వాస్తవ్యులు ముళ్ళ ప్రసాద్ భార్య విజయలక్ష్మి ఇటీవల మృ తి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు గురువారం ముళ్ళ ప్రసాద్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విజయ లక్ష్మి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముళ్ళ ప్రసాద్ సోదరులు గోవిందరావు, మాధవరావు, అవినేని శేషయ్య, పూసులూరి సత్యనారాయణ, కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, బీకే. ప్రసాద్, కాంపాటి అనంత రామయ్య, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఇన్చార్జి రవాణా శాఖ

**-మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



వైరా మున్సిపాలిటీలో సిపిఎం సిపిఐ బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత విజయం కోసం గడపగడపకి వెళ్లి టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకి ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేయడం జరిగింది డివిజన్ ఇంచార్జి ఆర్యవైశ్య ప్రముఖులు న్యాయవాది ఇమీడియట్ ఫాస్ట్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్ మోహన్ రావు. టిఆర్ఎస్ పార్టీ నాయకుడు బచ్చు మురళీకృష్ణ. గుంటుపల్లి దివాకర్ గుప్తా. గార్లపాటి సంతోష్ .మరియు ముఖ్య నాయక పాల్గొనడం జరిగింది

# మిరపతోటలో రైతు క్షేత్ర ప్రదర్శన

**-యూనిసెం అగ్రిటెక్ లిమిటెడ్ వారి యుఎస్ ఎం వైశాలి మిరప విత్తనం తోనే అధిక దిగుబడి.**

**-మౌనిక ఎంటర్ప్రైజెస్ ఖమ్మం తుల్లూరి. హరికృష్ణ**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



యూనిసెం అగ్రిటెక్ లిమిటెడ్ వారి యుఎస్ ఎం వైశాలి మిరప విత్తనం తోనే అధిక దిగుబడినిస్తుందని మౌనిక ఎంటర్ప్రైజెస్ ఖమ్మం తుల్లూరి. హరికృష్ణ అన్నారు.కామేపల్లి మండలం బండిపాడు గ్రామంలో రైతు ముత్తె బోయిన నాగరాజు పండించినటువంటి మిరప రకము అయినా యూనిసెం అగ్రిటెక్ లిమిటెడ్ వారి యుఎస్ఎం వైశాలి పై రైతు పంట ప్రదర్శన క్షేత్రం కంపెనీకి ప్రతినిధులు నిర్వహించారు. మిరప పంటను చుట్టుప్రక్కల గ్రామాల నుండి సుమారుమూడు వందల మంది రైతులు ఐదుగురు డీలర్లు క్షేత్ర ప్రదర్శన చేసి హర్షం వ్యక్తం చేశారు. చూసిన ప్రతి రైతు ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులలో యుఎస్ ఎం వైశాలి విత్తనం కాపు, మంచి రంగుతో అధిక గింజ శాతం కలిగి ఉన్న విత్తనాన్ని చూడలేదని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాంబాబు అశోక్, రైతులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 06 ఫిబ్రవరి 2026

# ప్రజాసేవలో ముందుంటా.... అందరికీ సంక్షేమ పథకాలు

**– ప్రచారం లో జోరు పెంచిన 03 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బొంతు సుమలత**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పట్టణంలోని 03 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బొంతు సుమలత విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి సుమలత మాట్లాడుతూ తనను గెలిపిస్తే మూడవ వార్డులో అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సహకారంతో అందరికీ అందేటట్లు చేస్తామని వార్డ్ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందుంటా మని అన్నారు. కనుక కాంగ్రెస్ అభ్యర్థి గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా వార్డు ప్రజలను కోరారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మున్సిపాలిటీ లో జరిగిన అభివృద్ధి కంటే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ రెండేళ్లలోనే అత్యధికంగా పేదలకు ఇల్లు , కరెంటు బిల్లు, కొత్త రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో సత్తుపల్లి మున్సిపాలిటీ వార్డులు మరింత అభివృద్ధి చెందటానికి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముగ్గురు మంత్రుల సహకారంతో స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమై నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో 03వ వార్డు నుంచి పోటీ చేస్తున్న బొంతు సుమలత హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా.....

**– వేగం ఉంచుకున్న దూదిపాల రాంబాబు ప్రచార హవా...**

**– విద్యావంతుడు , వార్డు అనుభవంతో ముందుకు**

**– ఎమ్మెల్యే దంపతుల అండతో..**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

విద్యావంతుడు, వివేకం కలిగిన వాడు మన దూదిపాల రాంబాబు అని.. అన్నా అని పిలిస్తే నేనున్నా అని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తి మన దూదిపాల రాంబాబు అని అందరికీ తెలిసినదే... సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులకు ముఖ్య అనుచరుడు. ఈయన రాజకీయ ప్రయాణంలో మంచి నేతగా పేరు తెచ్చుకుంటున్నారు. గతంలో 16వ వార్డు సభ్యుడిగా ప్రజల కోసం రాత్రింబగళ్లు కష్టపడి తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు .. మరల ఈసారి 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గడచిన ఐదేళ్లలో 16వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దిన రాంబాబు అదే లక్ష్యంతో ఈసారి 15వ వార్డు కు ప్రాతినిధ్యం వహించబోతున్నారు.. రాజకీయాలకు అతీతంగా ఉంటూ ఏ పార్టీ వారి అయినా సరే మన వారే అంటూ అందరూ సమానమే అంటూ అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా లభించే లా కార్యక్రమాలు తీసుకుంటూ నిస్వార్ధ రాజకీయ వేత్తగా గుర్తింపు పొందిన రాంబాబుకు 15వ వార్డు ప్రజల ఆదరణ అమితంగా లభిస్తుంది. సన్న బియ్యం, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు, దాన్యంకు రూ.500 బోనస్, ఆరులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలం లేని పేదలకు స్థలం కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం వంటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రాంబాబు గెలుపుకు తోడుగా నిలవబోతున్నట్లుగా విశ్లేషకులు భావిస్తున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆశీర్వదిస్తే 15వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దానని, ఈ సమయంలో అయినా సరే ఎటువంటి సందర్భం సరే అనుక్షణం మీ కష్టసుఖాలలో తోడుగా ఉంటాను అని హామీ ఇచ్చారు.

# నిర్మించారు... నిర్లక్ష్యంగా వదిలేశారు

## నిరుపయోగంగా మారిన రాయిగూడెం వాటర్ ట్యాంక్!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్:–**

గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి నల్లాల ద్వారా నీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి,లక్షలు వెచ్చించి వాటర్ ట్యాంకులు నిర్మించిన కొంతమంది అధికారులు లక్ష్యాన్ని మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజాధనం వృధా అవుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని రాయిగూడెం గ్రామంలో మంచినీటి సమస్యను తీర్చేందుకు 10.000 లీటర్ల వాటర్ ట్యాంకులను నిర్మించారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటమే కాకుండా, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో రాష్ట్ర ప్రజలకు ఇంటింటికి నల్లాల ద్వారా ఫ్లోరైడ్ రహిత రక్షిత మంచినీటిని అందించాలనే లక్ష్యంతో లక్షల రూపాయలను ఖర్చు చేసి మిషన్ భగీరథ కార్యక్రమానికి చేపట్టింది. ఈ పథకం ద్వారా రాయి గూడెం గ్రామంలో వాటర్ ట్యాంకును నిర్మించింది.. 10.000కి.లీ సామర్థ్యం తో నిర్మించిన వాటర్ ట్యాంకును నిర్మించి. ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇవ్వకుండానేటి వరకు చుక్క నీరు ఎక్కించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కొండల పై బాగానికి సైతం నీరెక్కిస్తున్న ఈ రోజుల్లో కుంటి సాకులు చూపిస్తూ ఐదేళ్లుగా నీటిని ఎక్కించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలం వెళ్లబుచ్చుకుంటున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీంతో గ్రామ ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాల్సిన వాటర్ ట్యాంక్ నేడు గ్రామానికి దిష్టిబొమ్మలా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు....



**గుగులోతు రమాదేవి సర్పంచ్...**

గ్రామపంచాయతీ పరిధిలోని రాయి గూడెం గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మించి ఐదు సంవత్సరాలుగా గత పాలకవర్గం అధికారులు గ్రామానికి ఇంటింటి నీళ్లు ఇస్తున్నట్టుగా చూపిస్తున్నారని మా దృష్టికి వచ్చింది. దీనిపై అధికారులు స్పందించి తక్షణమే వాటర్ ట్యాంకు ద్వారా ఇంటింటికి నీటి సౌకర్యం కల్పించాలని అధికారులకు విన్నవించనైనది,

# సామాజిక సేవలో ముందంజ వేసిన మాంట్‌ఫోర్ట్ స్కూల్ చారిటీ డ్రైవ్..

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**







ఖమ్మం పట్టణంలోని మాంట్‌ఫోర్ట్ హై స్కూల్‌లో మానవత్వం, సేవా భావం, సామాజిక బాధ్యతలను పెంపొందించాలనే ఉద్దేశంతో దాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని బట్టలు, బియ్యం, పప్పులు, చక్కెర, నూనె, సబ్బులు, డిటర్జెంట్లు, గోధుమపిండి, తదితర నిత్యావసర వస్తువులను సేకరించారు.సేకరించిన ఈ వస్తువులను కరుణగిరి లో గల జ్యోతి నిలయం, చెవిటి మూగ అంధ పాఠశాలకు, అన్నం ఫౌండేషన్‌కు,అందజేసి, అవసరంలో ఉన్న పేదకుటుం బాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, దయ, సహానుభూతి వంటి విలువలను నాటడం ఎంతో ప్రశంసనీయం అని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం ఆనందదాయకమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# తెలంగాణ ప్రాంతీయ స్థాయికి ఎంపికైన "త్రివేణి" ప్రాజెక్టు

**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్....**





పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధికై విద్యార్థులు అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన విప్రో ఎర్థియన్ (Wipro earthian)2025–26 ప్రాంతీయ స్థాయి గుర్తింపు కార్యక్రమం , నాంపల్లిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో అత్యంత ఉత్సాహంగా జరిగింది సిపిఆర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ విప్రో ఫౌండేషన్ మరియు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల, ఖమ్మం విద్యార్థులు "బయోడైవర్సిటీ" అనే అంశం మీద చేసిన అద్భుతమైన కృషికి ఈ విజయం దక్కింది మరియు వీరి యొక్క ప్రాజెక్టు ప్రాంతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం. ఈ విజయానికి సంబంధించి డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ప్రాంతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందని , వీరు భవిష్యత్తులో ఎన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ౹ా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పిల్లలు ఇట్లాంటి కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటారని, ఈ ప్రాజెక్టు సంబంధించి గైడ్ టీచర్ దార్ల ప్రియాంక, మరియు విద్యార్థిని విద్యార్థులు ఏ .వనిషారెడ్డి, పి షణ్ముఖ లక్ష్మి , జి .ఆరాధ్య, పి సుస్మిత కార్తీక లను అభినందించారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు మెరిట్ సర్టిఫికెట్లను ప్రధాన అతిథులు అయినటువంటి హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రోహిణి, నుండి డాక్టర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్, నుండి మధుసూదన్ రెడ్డి మరియు ప్రతినిధి కే వెంకటరత్నం తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు..

# ఖబర్దార్ బండి రమేష్.. నోరు అదుపులో పెట్టుకో!

**-ప్రశాంతంగా ఉన్న ఊరు.. నీ పాపిష్టి పాదం మోపాకే 'వల్లకాడు'లా మారింది.!**

**-తెల్దారుపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది అని ప్రశ్నించే నైతిక అర్హత నీకు లేదు బండి రమేష్.**

**-గత 60 ఏళ్లుగా మీ జూవీ పార్టీ ఈ గ్రామాన్ని ఏలింది కదా.. మరి మీ హయాంలో ఏం ఉద్ధరించారో చెప్పాలి**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఇళ్లేవీ.. రోడ్లేవీమేము 60 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే అందరికీ ఇండ్లు రాలేదని ఈ రోజు మాట్లాడుతున్నావు. మరి 60 ఏళ్లుగా ఈ గ్రామం మీ చెప్పుచెతుల్లోనే ఉన్న ఇంకా ఇళ్లు లేని పేదలు ఎందుకు మిగిలిపోయారు? మీరు నిజంగా ఇళ్లు ఇచ్చి ఉంటే.. నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు కదా!గ్రామంలోని మట్టి రోడ్లే మీ "అభివృద్ధి"కి నిదర్శనం. మీరు చేసి ఉంటే ఈ దుస్థితి ఎందుకు ఉండేది. శ్రీనన్న చొరవతోనే అభివృద్ధి:కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ కొద్ది కాలంలోనే మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (శ్రీనన్న) గారి సహకారంతో గ్రామంలో సుమారు 2300 మీటర్ల జజ రోడ్లు వేశాం. ఇంకా 3000 మీటర్ల దాకా వేయాల్సిన అవసరం ఉంది. మీ నాయకుడు తమ్మినేని వీరభద్రం ఎమ్మెల్యేగా, ఎంపీ గా ఉన్నప్పుడు ఎందుకు ఈ రోడ్లు వేయించలేక పోయారు? ఆయన గ్రామానికి చేసింది శూన్యం. పరాయి ఊరి నుంచి వచ్చి పెత్తనమాఅసలు నువ్వు ఈ ఊరి వాడివి కూడా కాదు. వేరే ఊరు నుంచి వచ్చి తెల్దారుపల్లిని ఆగం చేస్తున్నావు. ఆనాడు మా నాయకుడు తమ్మినేని కృష్ణయ్య గారి హత్యలో అందరినీ ప్రలోభపెట్టి, కుట్ర చేసింది నువ్వు కదా? నీలాంటి కుట్రదారుడి మాటలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు. బానిసలుగా ఉండాలాప్రజలు బాగుపడటం, ఊరు



అభివృద్ధి చెందడం మీకు ఇష్టం లేదు. జనం ఎప్పుడూ మీకు బానిసలుగా, ఊడిగం చేస్తూ ఉండాలన్నదే మీ కోరిక. ఆ రోజులు పోయాయి.ప్రజలారా గమనించండిఅభివృద్ధిని చూసి ఓర్వలేక, ప్రలోభాలకు గురిచేస్తున్న బండి రమేష్ లాంటి వారి మాయమాటలు నమ్మవద్దు. తెల్దారుపల్లి గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న 14, 16 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తెల్దారుపల్లి గ్రామ నాయకులు ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలోని ఉపాధ్యాయులు విద్యార్థిని

# విద్యార్థులపై శ్రద్ధ చూపి చదువులను బలోపేతం చేయాలి.. పిఓ రాహుల్

**-విద్యార్థిని విద్యార్థులకు అక్షరమాల ఇంగ్లీషు చదవడం రాయడం ఉపాధ్యాయులు నేర్పించాలి.. చదువుల్లో ఎన్నో మార్పులు తీసుకొచ్చావు వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే..**

**-పిఓ ఆకస్మికతనిఖీలలో ఎన్నో రకాల తప్పులు బయటపడ్డాయి.. ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారు అని ప్రశ్న...**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 5ఊ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన భద్రాచలం పిఓ రాహుల్.గిరిజన విద్యార్థిని విద్యార్థుల చిన్నారులకు విద్యను బలోపేతం చేయడానికి ఎన్నో సంస్కరణలు చేపట్టడం జరిగిందని ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోని కనీసం చిన్నారులు తెలుగు ఇంగ్లీషులో తమ పేర్లు రాసుకోలేని పరిస్థితి ఉందని ఉపాధ్యాయులు పిల్లలు రాసే పదాలు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని అలాగే పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు.బుధవారం నాడు సింగరేణి మండలం లోని ఉసిరికాయలపల్లిలోని ఏహెచ్ఎస్,జిపిఎస్, రేలకాయల పల్లిలోని ఏహెచ్ఎస్, ఏన్నుకూరు మండలం ముళ్ళ పోచారంలోని నాన్నునగర్ తండా ఏపీఎస్,రఘునాథపాలెం మండలంలోని ఎస్ఓ ఈ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పిల్లల చేత బోర్డుపై అక్షరమాల అధికారుల యొక్క పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించారు. పిల్లలు సరిగా రాయడం చదవడం పట్ల వెనుకబడి ఉన్నారని గ్రహించి కనీసం పిల్లలకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు తప్పులు రాయడం ,ఇంగ్లీష్ పదాలు సరిగా రాయకపోవడం బాలశిక్ష పుస్తకాలలోని పాఠ్యాంశాలను చదవడంలో కొందరు పిల్లలు వెనుకబడి ఉన్నారని అందుకు ఉపాధ్యాయులు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా చూడాలని,సంబంధిత ఎస్సిఆర్పిల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, జిపిఎస్ పాఠ శాలలో ఉపాధ్యాయులు పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు.ఉద్దీపకం వర్క్ బుక్స్ తప్పనిసరిగా విద్యార్థులకు చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు అయిపోయే వరకు విద్యార్థినీ విద్యార్థులను ఎవరిని ఇండ్లకు పంపకూడదని, డ్రాప్ అవుట్ పిల్లలు ఎవరైనా ఉంటే వెంటనే వారిని పాఠశాలలకు తీసుకొని రావాలని అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.పదో తరగతులు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి మనసులో భయాలు పెట్టుకోకుండా బాగా చదువుకొని పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో పాస్ కావాలని,సంబంధిత ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించి వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఎస్ఓఈ కళాశాల నిర్మాణం పనులను పరిశీలించి పాఠశాలలు తెరిచే నాటికి బిల్డింగు పూర్తిచేయాలని అన్నారు.రేలకాయలపల్లిలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది లేనిది విద్యార్థు లను అడిగి తెలుసుకుని పదవ తరగతి పిల్లలకు ప్రత్యేక మెనూ ప్రకారం సమ యానుకూలంగా భోజనము అందించి వారి విద్యాభ్యాసం సక్రమ ంగా నడిచేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి,ఏసిఎంఓ రాములు,డి ఈ రాజు, ఏఈ మహేందర్,ఏటిడిఓ రమేష్,ఎస్ సిఆర్పి బాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతి కార్మికులు ఎంపీడీఓకి వినతి..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



ఈ నెల12న పంచాయితీ కార్మికులు దేశవ్యాప్తంగా నిర్వహించు ఒక్కరోజు స మ్మెను విజయవంతం చేయా లని పంచాయితీ మల్టీ పర్పస్ వర్కర్స్ లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పంచాయతీ వర్కర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో హర్షకు గురువారం అందజేశారు. గత కొన్నేళ్లుగా గ్రామపంచాయతీ లో పలు రకాల పనులు చేత్తున్న నేటికీ కార్మికులకు గానే ఉన్నామని డిమాండ్లను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు తమ హక్కులను హరించే విధంగా జీవోను జారీ చేయటం బాధాకరమని ఎంపీడీవోకి వివరించారు.29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోళ్లను అమల్లోకి తెస్తూ గ తేడాది నవంబర్ లో ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని,విద్యుత్ సవర్ణ చట్టం 2025 ను ఉపసమరించుకోవాలని డిమాండ్ చేశారు. పేదల పనికి గ్యారెంటీని కల్పిస్తూన్న చట్టాన్ని కొనసాగించాలని మండలంలో ఉన్న 27 గ్రామపం ంచాయతీ ఇలా కార్మికుల తరపున ప్రభుత్వాన్ని కోరుతూ వినతి పత్రాన్ని అందించిన వారిలో సిఐటియు మండల అధ్యక్షులు నల్లమోతు నరేష్ , రెడ్డి,కంపసాటి సత్యనారాయణ మంచి కంటి రామకృష్ణ వున్నారు.

# పద్మశాలి క్యాలండర్ ఆవిష్కరణ



**రఘునాథపాలెం (మేజర్ న్యూస్):**

రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో పద్మశాలి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తో.. పద్మశాలి క్యాలెండర్ ను పద్మశాలి మండల నాయకులు మేక పిచ్చయ్య, మేకల శ్రీను,గ్రామ పద్మశాలీలు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మండల నాయకుడు పిచ్చయ్య ,శీను మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులకు మార్కండేయ కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి చేనేత వస్త్రం చేనేత మగ్గాలు మనకు పద్మశాలి నేతను లను ఎంత హస్త మగ్గాలను లభిస్తున్నాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు మిటకాలుసురేష్, మేక నవీన్, మేక విక్రం, బాలిన వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు,గుగ్గిల సుధాకర్, వీరభద్రం,చిన్న శ్రీను, పిచ్చయ్య,శ్రీను,రామారావు, గోపాలరావు, సుధాకర్, వెంకట రాములు, పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మారుతి సూరిబాబు విజయాన్ని కాంక్షిస్తూ

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రచారం**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మున్సిపాలిటీ లోని 1 వార్డు లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మారుతి సూరిబాబు విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , సిపిఎం నాయకులు పాండు ఆధ్వర్యంలో గురువారం వార్డులోని ఓటర్లను కలుసుకొని టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మారుతి సూరిబాబు ని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో



టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న సిపిఐ పార్టీ అభ్యర్థి "సాహెరా బేగం"

**- 57వ డివిజన్లో సిపిఐ అభ్యర్థిగా ప్రజల ఆదరణతోనే విజయం సాధిస్తా**





**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరుగుతుంది ఎన్నికల్లో భాగంగా 57 వ డివిజన్లో సిపిఐ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన సాహెరా బేగం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో దూసుకెళుతున్నారు. డివిజన్ పరిధిలోని పలు బసీల్లో పాదయాత్ర నిర్వహి ంచడంతోపాటు, ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహి ంచారు. ఏ ఇంటికి వెల్లిన మాజీ కౌన్సిలర్ సాహెరా బేగం కి మహిళలు మంగళ ఘన స్వాగతం పలుకు తున్నారు. ఈ సందర్భంగా సిపిఐ అభ్యర్థి మాట్లాడుతూ తొలిసారిగా కార్పొరేషన్లకు జరుగుతున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అంతేగాక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా సూచనలు మేరకు డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా వార్డులో ఎప్పటికప్పుడు సమస్యలను మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే సాంబశివరావు దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. 57వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే డివిజన్లోని పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అయితే గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తన భర్త యూసుఫ్ తో పాటు తనను కూడా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో తాను తన భర్త వార్డు పరిధిలో అనేక సమస్యలను పరిష్కరించి ప్రజల ఆదరణను పొందామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూనే అనేక సమస్యలను పరిష్కరించామన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- 56వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి సత్యభామను గెలిపించాలి**

**- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత ప్రచారం**





**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-**

రాష్ట్రంలో అవినీతి పాలన అంతరించిపోయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం 56వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సత్యభామ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన సత్యభామను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మంత్రి పర్యటన సందర్భంగా అవార్డుకు చెందిన వందలాది మంది మహిళలు పాల్గొనడం హర్షిని ఏమన్నారు. మాజీ కౌన్సిలర్ గా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించిన అనుభవం ఉన్న దృష్ట్యా కార్పొరేషన్ కు జరగనున్న ఎన్నికల్లో 56వ డివిజన్ నుంచి పోటీ చేసేందుకు సత్యభామకు తిరిగి అవకాశం ఇవ్వడం జరిగింది అన్నారు. గతంలో సత్యభామ భర్త సుందర్రాజు కూడా రెండు దబ్బాలుగా కౌన్సిలర్గా ఎన్నికై ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రజల అభిప్రాయాలు మేరకు అభివృద్ధి కూడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా సత్యభామను గెలిపించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమగ్రంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పూనెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి మారుపేరైనా కాంగ్రెస్ అభ్యర్థి నాగలక్ష్మిని గెలిపించాలి

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-అభ్యర్దితో కలిసి 57వ డివిజన్ లో విస్తృత ప్రచారం**





**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**

రాష్ట్రం లో ఏర్పడిన ప్రజాపాలన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీని వాస రెడ్డి పేర్కొన్నారు. గురు వారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57 వ డివి జన్లో కాంగ్రెస్ అభ్యర్ది ముప్పాని నాగా లక్ష్మీతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నాగా లక్ష్మి భర్త సోమి రెడ్డి కార్మికుల సంఘ నాయకుడిగా సింగరేణి కార్మికులు ఎదురుకుంటున్న అనేక సమస్యలను పరిష్కరింపజెసి కార్మిక పక్షపాతీగా నిలిచారన్నారు. నిజాయితీకి మారు పేరుగా నిలిచిన నాగలక్ష్మిని 57వ డివిజన్ ప్రజలు అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవిప్రసన్న, నాయకులు అల్ల మురళి, రవి,జె బీ మోహన్, సామతుల సత్యనారాయణ, ఇతర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు

**: అడిషనల్ డీసీపీ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మహాశివరాత్రి సందర్భంగా తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టిందని అడిషనల్ డీసీపీ (లాడఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని రూరల్ ఏసీపీ, ఆర్టీసీ, ఆలయ కమిటీ, ఆలయ ఈవో తో కలసి అడిషనల్ డీసీపీ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వహుకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 35 గ్రాముల బంగారు ఆభరణాలను బాధితులకు అప్పగించిన బ్లూ కోల్ట్స్ పోలీస్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వైద్యం కోసం నగరానికి వచ్చిన సూర్యాపేట జిల్లా, చివెళ్ల గ్రామానికి చెందిన గుగులోత్ లక్పతి తన వద్ద వున్న 35 గ్రాముల బంగారు ఆభరణాలను ఎక్కడో పోగొట్టుకున్నాడు. ఆలస్యంగా గుర్తించిన బాధితుడు డయల్ 100 కు కాల్ చేశారు. వెంటనే స్పందించిన ఖమ్మం 2 టౌన్ పోలీస్ బ్లూ కోల్ట్స్ పోలీస్ సిబ్బంది డి. శ్రీను, టి. భీముడు బాధితుడు తిరిగిన హాస్పిటల్, మెడికల్ షాప్ ప్రాంతాలలో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి మెడికల్ షాప్ లో మర్చిపోయిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని ఖమ్మం టూ టన్ ఎస్ఐ రమేష్ సమక్షంలో బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బాలకృష్ణ బ్లూ కోల్ట్స్ పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి..

**-సర్పంచ్ బాలు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 5ఊరావోజీ తండ గ్రామపంచాయతీలో అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెల 5వ తారీఖు నిర్వహించే అంగన్వాడి లెవెల్ మనటరింగ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్ బాలు మాట్లాడుతూ..గర్భిణీలు బాలింతలు,అంగన్వాడీ సెంటర్ నుండి,ఇచ్చే పౌష్టికాహార తప్పనిసరిగా తీసుకోవాలని,వారు చెప్పిన విధంగా పాటించాలని,చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాలు,గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్,అంగన్వాడి టీచర్ బిందు, కృష్ణవేణి,ఆశా కార్యకర్త సుజాత,తల్లులు గర్భిణీలు,పిల్లలు పాల్గొన్నారు.

# అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పండితాపురం పశువుల సంతలో చోటుచేసుకుంది. కామేపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి చెందిన లావుడియా బాలు (56) బుధవారం పండితాపురం పశువుల సంతకు వెళ్తానని ఇంట్లో చెప్పి తమ గ్రామం నుండి బయలుదేరి పండితాపురం పశువుల సంతకు చేరుకున్నాడు. తాను విపరీతంగా మద్యం సేవించి ఇంటికి వెళ్ళకుండా సంత ఆవరణలో రాత్రి నిద్రించాడు. గురువారం ఉదయం సంతను శుభ్రం చేయడానికి గ్రామపంచాయతీ సిబ్బంది రావడంతో నిద్రపోతున్న బాలును ఎంత లేపిన లేవకపోవడంతో చనిపోయాడని నిర్ధారించుకొని తమకు గ్రామపంచాయతీ సిబ్బంది సమాచారం అందించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుమారుడు నాగేంద్రబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

## 18వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పెడకండి కృష్ణయ్య



కల్లూరు ఫిబ్రవరి 5 (సూర్య న్యూస్)

పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన, చేసిన సంక్షేమ అభివృద్ధి పనులే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని 18 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పెడకంటి కృష్ణయ్య అన్నారు. గురువారం 18 వ వార్డు పరిధిలో శాంతినగర్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను 20 వార్డులో గెలిపించాలని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కాలంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సారథ్యంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు మా విజయానికి కారణం అవుతాయని అన్నారు. కోట్ల రూపాయల నిధులతో కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేశారని అన్నారు. నూతనంగా నిర్మించిన ప్రభుత్వ హాస్పటల్ ,మినీ స్టేడియం నూతన బస్ స్టాండ్ ను చూస్తేనే బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి కనపడుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. శాంతినగర్ పరిధిలో ఉన్న డ్రైనేజీ సమస్యఉందని, డ్రైనేజీ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపిస్తానని, అర్హులందరకు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తన్నీరు కృష్ణ అర్జున్ రావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటీసీ ఖమ్మం పాటి పుల్లారావు, మాజీ వార్డ్ సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు, రాచబండ్ల నాగేశ్వరరావు,కాటేపల్లి రజనీకాంత్, కళ్యాణ్ కిషోర్ చారి, గుండ్ల సందీప్, 19వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఖమ్మం పాటి స్వరూప రమేష్,నల్లగట్ల మారయ్య,కొత్తపల్లి ఏసు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో కదం తొక్కిన గులాబీ దళం...

## -నామ-పువ్వాడ-తాత మధు రోడ్ షోకు భారీ స్పందన



వైరా సూర్య ఆర్ సి :--

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షో కు భారీ స్పందన లభించింది. అధిక సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ముందుగా వైరా ఎస్టీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, బీఆర్ఎస్ మూడవ వార్డ్ అభ్యర్థి కారుకొండ బోసు, తొమ్మిదవ వార్డ్ సీపీఎం అభ్యర్థి గుడిమెట్ల రజితలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయా వార్డుల్లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ "కాంగ్రెస్ బాకీ కార్డు"లను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసన



సభ్యురాలు శ్రీమతి బానోత్ చంద్రావతి, సీపీఎం పార్టీ డివిజన్ సెక్రటరీ వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, వైరా రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, సురేష్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా వీశ్వేశ్వరరావు, బీఆర్ఎస్ ఖమ్మం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, ముత్యాల వెంకట అప్పారావు, షేక్ లాల్ మొహమ్మద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, నాయకులు ఎదునూరి శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు, వైరా పట్టణ, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయి, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, సద్దాం, విజయ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం - ఎమ్మెల్యే మట్ట

**-ప్రతి ఇంటి సమస్యను, తమ సమస్యగా భావించి, ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం.**

**- 4,17,18 వ వార్డుల్లో సుడిగాలి ప్రచారం.**

**- ప్రచారం లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు.**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

గురువారం నాడు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి ప్రచారం చేసినారు. ప్రచారం లో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీలోని 4 వ వార్డ్, మసీద్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గ్రాండ్ మౌలాలి గెలుపు కోసం మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించి మాజీ కౌన్సిలర్ మట్టా ప్రసాద్ తో కలిసి ఇంటి, ఇంటికి స్వయంగా వెళ్లి మున్సిపల్ ఎన్నికలకు సుడిగాలి ప్రచారం చేసినారు. 17 వ వార్డు కిరాణా మార్చంట్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చవ్వా స్వరూప రాణి గెలుపు కోసం మధు తో మరియు వార్డు ఇంచార్జ్ వందనపు సత్యనారాయణ తో కలిసి ఇంటి, ప్రచారం చేసినారు. అనంతరం 18 వ వార్డు, ఆషా హాస్పిటల్ రోడ్, రంగా రెడ్డి రోడ్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పరసా



మానస రాము గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటి సమస్యను, తమ సమ స్యగా భావించి, ప్రజల సమస్యలు పరిష్కరిం చగలగే వ్యక్తులను సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులుగా నియమించడం జరిగింది అని ఎమ్మెల్యేగా పూర్తి బాధ్యత తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లతో సత్తుపల్లి మున్సిపాలిటీలో ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత మాది అని అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీలో చేస్తాము అంతేకాకుండా అర్హులు గల పేద కుటుంబాల లబ్ధిదారుల ందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వార్డు నెంబర్లు ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 15 వార్డు బిజెపి అభ్యర్థి నాగ మౌనిక విస్తృతం ప్రచారం

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికలలో 15వ వార్డ్ బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి విద్యావంతురాలు నాగ మౌనిక వార్డులో ఇంటింటికి తిరుగుతూ బిజెపి పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వార్డు ప్రజలకి తెలియజేస్తూ విద్యావంతురాలైన తనకు ఓటు వేస్తే వార్డు అభివృద్ధి చేస్తాను అని తెలియజేస్తూ తమ విలువైన ఓటును వేసి తనను గెలిపించగలరని ప్రజలను కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.



# 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఉన్నత విద్యావంతురాలు

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి**

**- మున్సిపల్ ఇంచార్జ్ దిండిగల రాజేందర్**

**కల్లూరు ఫిబ్రవరి 5 (సూర్య న్యూస్)**

మున్సిపాలిటీ పరిధి 19 వ వార్డులో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉన్నత విద్యావంతురాలు ఖమ్మంపాటి స్వరూప రమేష్ ను గెలిపించాలని గురువారం శాంతినగర్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ ఇంచార్జ్ దిండిగల రాజేందర్ అన్నారు .ఎన్నికల ప్రచారంలో భాగంగా శాంతినగర్ 1 లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకొని విద్యావంతురాలైన స్వరూపాలు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కల్లూరు ని ఏ విధంగా అభివృద్ధి చేశారో మీ అందరికీ తెలుసని, ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే కల్లూరు మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుం దని, అందుకు మీ అందరి సహకారం కావాలని అన్నారు. 19 వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉన్నత విద్యావంతురాలని, సమస్యలపై అవగాహన కలిగిన అభ్యర్థి అని, వార్డు పరిధిలో ఏ సమస్య ఉన్న అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తుందని, అటువంటి అభ్యర్థిని మీరు గెలిపించుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే వార్డు పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు, మాతిపోగు రాము, మోదుగు రమేష్, వెంగళ సురేష్ ,వెంగళ రాము, మాతిపోగు ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.





# వార్డు అభివృద్ధి కొరకే ఎన్నికల్లో పోటీ

**16 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఉబ్బన రాంబాబు**



**కల్లూరు ఫిబ్రవరి 5 (సూర్య న్యూస్)**

మున్సిపాలిటీ పరిధి 16వ వార్డు అభివృద్ధి కొరకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఉబ్బన రాంబాబు అన్నారు. గురువారం 16వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లు కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003 నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్నానని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం విశేషంగా కృషి చేశానని, అనివార్య కారణాలవల్ల టిక్కెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా 16వ వార్డులో బరిలో ఉన్నానని అన్నారు. 16వ వార్డు అభివృద్ధి కొరకే పోటీ చేస్తున్నానని వార్డు పరిధిలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని, అలాగే మౌలిక వసతుల కల్పనలో ముందు ఉంటానని, స్థానిక ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్కూల్ బ్యాగులు, నోటుబుక్కులు పంపిణీ చేస్తానని మీ కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉండి మీ సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఎన్నికల్లో నా కేటాయించిన గుర్తు ఎయిర్ కండిషన్. ఎయిర్ కండిషన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని 16వ వార్డు వాటర్ దేవుళ్లను వేడుకున్నారు.

# యూరియా ఇబ్బందులను పట్టించుకోవాలి

**-కోదండరామ్ పర్యటను విజయవంతం చేయాలి**

**-టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

యూరియా కోసం రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ప్రభుత్వం పట్టించుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జీ గోపగాని. శంకర్ రావు కోరారు. కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయాలని కోరుతూ మండలం లో గురువారం వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూరియా కోసం ప్రవేశపెట్టిన యాఫ్ సాంకేతిక సమస్యలు తలెత్తున్నాయని అన్నారు. దీని వలన రైతులు యూరియా కోసం పరుగులు తీస్తున్నారని అన్నారు.యూరియా కష్టాలను తొలిగిచేందుకు వెంటనే యాఫ్ ను తొలిగించి రైతులకు సరిపడా సరఫరా చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమల కోసం కార్యచరణను రూపొందించినట్లు తెలిపారు .అం దులో భాగంగానే ఈనెల 12న నేలకొండపల్లిలో పార్టీ పాలేరు నియోజకవర్గం సమావేశమును నిర్వహించునున్నట్లు తెలిపారు. ఈ సమావేశం కు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరాం కానున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో భవిష్యత్తు పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కావున సమావేశమును విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా నాయ కులు మాదాసు శ్రీనివాసరావు, బి రాజేందర్,తీగ రాములు, అంబటి వెంకటేశ్వర్లు,బోయిన రామనాథం, గార్లపాటి సత్యనారా యణ,కొంగర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా డాక్టర్ గంగరాజు జన్మదిన వేడుకలు



**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి 5 :**

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు డాక్టర్ వేము గంగరాజు జన్మదిన వేడుకలను పల్లెలో పల్లె గ్రామస్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అనంతరం ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పేద ప్రజలు ఆశా జ్యోతి గా అష్టాది వర్గాల ప్రజల హృదయాలలో మంచి ముద్ర వేసుకున్న మన వేము గంగరాజు అని చెప్పక తప్పదు అంతే కాకుండా మండల పరిధి పెద్దకొరుకొండి గ్రామంలో వేము ఇస్సాకు రత్నమ్మ దంపతుల రైతు కుటుంబంలో జన్మించి ఈ రోజు డాక్టర్ గంగరాజు తెలియని వ్యక్తి ఉండరని చెప్పక తప్పదు ఇంకా జీవితంలో ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అదేవిధంగా ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలతో ఆరోగ్య వంతులు గా ఉంటూ ప్రజలు వైద్య సేవలు అందించాలని శ్రీనివాస్ కోరారు ఈ కార్యక్రమంలో సొంబత్తిని కృష్ణ జొన్నలగడ్డ శ్రీనివాసరావు జొన్నలగడ్డ బాలరాజు రాంబాబు దాసురావు సుందరరావు తంబి మర్సకట్ల చిన్న దుర్గయ్య సామెలు దావీదు జోజి బాలరాజు భాస్కర్ రామకృష్ణ సుందరి మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలి

**-ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్ల బకాయిలను ఏక మొత్తంలో చెల్లించి ఆ కుటుంబాల్ని ఆదుకోవాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిఆర్టియు భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వై.వి మాట్లాడుతూ గ్రాట్యువిటీ , కమిటేషన్, జిపిఎఫ్, జిఐఎస్ బకాయిలను ఏడాదిన్నర కాలం పాటు చెల్లించకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో సుమారు 35 మందికి పైగా చనిపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. తీవ్ర అనారోగ్యానికి పాలైన వారు వైద్య చికిత్సకు డబ్బులు లేక, పిల్లలకు పెళ్లిళ్లు చేయలేక, పెన్షనర్లు మానసికంగా తీవ్రంగా కుంగిపోతున్నారని వారు పేర్కొన్నారు. పిఆర్సి ఊసే లేదని, ఆరోగ్య కార్డుల జారీ ఎండమావిగా మారిందని వారు పేర్కొ న్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లు బకాయిలు చెల్లించి వారు పడుతున్న మానసిక వేదన నుంచి బయటపడేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రోటరీ నగర్ , బ్యాంక్ కాలనీ లో నివాసం ఉంటున్న పెన్షనర్ల ఇంటిటికీ వెళ్లి పి ఆర్ పి ఏ మెంబర్షిప్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి , పిఆర్టియు జిల్లా మాజీ అధ్యక్షులు చలపతిరావు ,కొత్త శ్రీనివాసరావు, ఎం దామోదర్ రెడ్డి , హమీద్ , ఎం సీతారామయ్య, మల్లవరపు కాంతారావు , దండా గురవయ్య, వి జగన్ మోహన్ రావు, కొత్తపల్లి గురు ప్రసాద్, వెల్లంకి బాబురావు.





# భూమి లేని పేదలకు భూమి అందించి, ఇందిరమ్మ ఇల్లు అందిస్తాము



- మంత్రి పొంగులేటి.
- 23 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలి.
- రాష్ట్రంలో నే మోడల్ మున్సిపాలిటీ గా అభివృద్ధి చేస్తా.
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ నుండి సత్తుపల్లి రింగ్ సెంటర్ వరకు సుమారు మూడు కిలోమీటర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, ఇరిగేషన్ శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 23 వార్డులకు 23 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీకి ఏ అధికారం ఉందని మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తారు. ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని, అభివృద్ధి చేసే బాధ్యత కూడా మనదే అని ఈ సందర్భంగా అన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మకుండా 23 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి పట్టణం లోని ఎన్టీఆర్ కెనాల్ ను సింగరేణి ద్వారా మట్టి తో పూడ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భూమి లేని పేదలకు భూమి అందించి, ఇందిరమ్మ ఇల్లు అందిస్తాము అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో నడిపిస్తానని హామీ ఇచ్చినారు. ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పై వారు చేసిన అనుచిత వ్యాఖ్యలు పై సవాలు విసిరినారు. నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని అని ప్రజలందరూ మీ ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో గర్భిణి స్త్రీలకు శ్రీమంతం

-ఒడిలో పూలు పండ్లు అందించిన టీచర్
-తల్లి గర్భంలో బిడ్డ సంతోషం అనుభవించాలి
-ఉపాధ్యాయురాలు వడ్లముడి నాగమణి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తల్లి గర్భంలో బిడ్డ తొమ్మిది నెలలు అనుభవించాలి. అంగన్వాడి ఉపాధ్యాయురాలు వడ్లముడి నాగమణి. మండల పరిధిలోని కోనాయిగూడెం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బూరగ ధనుషా, మేడికొండ లావణ్య లకు వడిలో పూలు,పండ్లు, పసుపు,కుంకుమ,గాజులు, స్వీట్స్,టీచరు అందజేసి పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీల మధ్యలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు మాట్లాడు తూ...తల్లి బిడ్డ క్షేమంగా ఉండేందుకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అన్నారు. స్కూల్ పిల్లల తల్లులు, గర్భిణీలు,బాలింతల మధ్య నిర్వహించడం చాలా సంతోషమని తెలియజేశారు. సుఖ ప్రసవం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు,గర్భిణీలు బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పూరియతండలో వరి పొలాల పరిశీలన

**కుసుమంచి సూర్య మేజర్ న్యూస్:-**



కూసుమంచి మండలంలోని పూరియతండ గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడారు .వరిలో అక్కడక్కడ అగ్గి తెగులు లక్షణాలు గమనించినట్లు ఆమె తెలిపారు. దీని నివారణకు ట్రైసైక్లోజోల్‌మాంకోజెబ్ 2.5 గ్రా లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా వరిలో ఆకు చుట్టు పురుగు ఆశిస్తున్నట్లు గమనించినట్లు తెలిపారు. ఈ పురుగును తొలిదశలోనే నియంత్రించేందుకు ఎసిఫేట్ 1.5 గ్రా లేదా కార్టప్ హైడ్రాక్లోరైడ్ 2 గ్రా లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ లేదా ఫ్లుబెండియామైడ్ 0.25 గ్రా లేదా 0.1 మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. రైతులు పొలాలను నిరంతరం పరిశీలిస్తూ, సమస్యలు కనిపించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు.

# పాలేరులో బయోఫ్లాక్ శిక్షణ ముగింపు

**కుసుమంచి సూర్య మేజర్ న్యూస్:-**






పాలేరు మత్స్య పరిశోధన స్థానం, పి.వి. నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్), వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం -- న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్యకారులు మరియు మత్స్య రైతుల కోసం నిర్వహించిన "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు" అంశంపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల (చీరాఫీ--ఖీఖీరాం) మరియు సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. గురువారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాబార్డ్ ఖమ్మం జిల్లా డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ ఎల్. సుజిత్ కుమార్ మాట్లాడుతూ, మత్స్య రైతులు మత్స్య పరిశోధన స్థానం పాలేరు శాస్త్రవేత్తలు బయోఫ్లాక్ టెక్నాలజీలో నేర్పిన మెలకువలను తప్పకుండా పాటించాలని కోరారు. అలాగే నాబార్డ్ ద్వారా అందుతున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మత్స్య రైతులు తరచుగా చేసే తప్పులను సరిదిద్దుకుంటూ మత్స్యరంగం ద్వారా తమ జీవితాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మత్స్య పరిశోధన స్థానం పాలేరు సీనియర్ మత్స్య శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, బయోఫ్లాక్ చేపల సాగులో ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాన్ని తెలంగాణ మత్స్య రైతులు క్షేత్రస్థాయిలో అమలు చేసి మంచి లాభాలు పొందాలని కోరారు. యంగ్ ప్రొఫెషనల్ సిగ నాగరాజు మాట్లాడుతూ, బయోఫ్లాక్ సిస్టంలో సాధారణంగా ఎదురయ్యే వ్యాధులు, అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి మత్స్య రైతులకు వివరించారు. యంగ్ ప్రొఫెషనల్ డాక్టర్ కే. అరుణ్ బయోఫ్లాక్ సిస్టంలో ఉపయోగించే ఫ్లాక్‌ను మత్స్య రైతులు, మత్స్యకారులతో స్వయంగా తయారు చేయించి, దాని ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో కుమారి బానోతు దివ్య, డాక్టర్ కె. అరుణ్ కుమార్, సిగ నాగరాజు (యంగ్ ప్రొఫెషనల్స్) తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించండి

- 4 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మేచర్ల



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 5 :**

మున్సిపాలిటీ పరిధిలో ఎన్ఎస్పీ క్రాస్ రోడ్ లో నివాసం ఉంటున్న విద్యావంతుడు యువకుడు మేచర్ల నాగరాజు మున్సిపాలిటీ ఎన్నికల్లో నాలుగో వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే ఎన్నికల్లో భాగంగా గురువారం నాడు ఖాన్ ఖాన్ పేట డబల్ బెడ్ రూమ్ లో తన అనుచరులతో కలిసి ప్రచారంలో దూసుకుపోతున్నారు ప్రతి ఓటర్ కు కూడా నాగరాజు ఏసీ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తన వార్డులో ఉన్న ప్రతి ఓటర్ను వేడుకొన్నారు అందులో భాగంగా నాలుగో వార్డ్ లో డ్రైనేజ్ కానివ్వండి డ్రింకింగ్ వాటర్ కానివ్వండి ప్రతి సమస్యపై పోరాడి అట్టి సమస్యలను పరిష్కరిస్తానని తన ఆశాభావాన్ని వ్యక్తం చేస్తారు ఈ ఒక్కసారి నన్ను మీ బిడ్డగా దీవించి ఆశీర్వదిస్తారని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ప్రచారంలో దూసుకుపోతున్నారు ఈ కార్యక్రమంలో ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎదురుగా ఢీ కున్న రెండు లారీలు

## – తప్పిన పెను ప్రమాదం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పెను ప్రమాదం తప్పింది. పెనుబల్లి మండలం లంకసాగర్ క్రాస్ రోడ్డు వద్ద గల పెట్రోల్ బంక్ వద్ద గురువారం రెండు లారీలు ఎదురుదురుగా ఢీ కున్నాయి. టిన్నర్ లోడుతో ఖమ్మం వైపు వెళుతున్న ట్యాంకర్ లారిని సత్తుపల్లి వైపు వెళుతున్న మరో లారీ ఢీ కొట్టుకోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. టిన్నర్ (కెమికల్ ) లోడుతొ వున్న ట్యాంకర్ లారీ క్యాబిన్ ధ్వంసం కాగా ట్యాంక్ డ్యామేజ్ అయి ట్యాంక్ లోఉన్న ఆయిల్ కారిపోయింది. టిన్నర్ ఆయిల్ కి మండే స్వభావం ఉన్నందున అలాగే సమీపంలో పెట్రోల్ బంక్ ఉన్నందున అగ్ని ప్రమాదం సంబవిస్తుందోనని చుట్టుపక్కల స్థానిక ప్రజలు భయబ్రాంతులకు గురైయ్యారు. విఎం బంజర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని స్థానికులను అప్రమత్తం చేసి అప్రమత్తతతో ఎటువంటి రోడ్డుకి అడ్డంగా ఉన్న ట్యాంకర్ ను అక్కడ నుండి తొలగించారు. రెండు లారీల డ్రైవర్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మండే స్వభావం కలిగిన ద్రావణం ఉన్న ట్యాంకర్ ప్రమాదన గురై ఎటువంటి విపత్తు జరగకపోవడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై విఎం బంజర ఎస్సై కే వెంకటేష్ విచారణ చేపట్టారు.

# ప్రచారంలో దూసుకువెళుతున్న మూడవ వార్డు అభ్యర్ధి బొర్రాఉమాదేవి

**వైరా సూర్య ఆర్సీ:---**

వైరా మున్సిపాలిటీ 3వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా రాజశేఖర్ సతీమణి శ్రీమతి బొర్రా ఉమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 3వ వార్డు నుండి తెలుగుదేశం పార్టీ మద్దతుతో పోటీచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా ఉమా దేవి గారు గెలుపును కోరుకుంటూ కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈరోజు ముమ్మరంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. 3 వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి, వార్డు అభివృద్ధి కి సంబంధించిన నిధులు మంజూరు, మొదలైన అంశాలు మాలోతు రాందాస్ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తానని బొర్రా ఉమా దేవిగారు అన్నారు 3 వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు అవకాశం యిచ్చారని, వైరా సమగ్ర అభివృద్ధికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చేస్తున్న ప్రయత్నాలకు మీరందరూ చేయూతనివ్వాలని, అందుకుగాను “ హస్తం”గుర్తు కే ఓటు వేసి తనను గెలిపించాలని 3వ వార్డు ప్రజలను ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైరా కాంగ్రెస్ పార్టీ టౌన్ ఏదునూరి సీతారాములు వైరా 3 వ డివిజన్ అధ్యక్షుడు పర్స రవి వైరా కాంగ్రెస్ పార్టీ 3 డివిజన్ ఉపాధ్యక్షుడు ఏదునూరి శ్రీను (బుజ్జి ) కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా రాజా పర్స రామకృష్ణ ఏదునూరి చిన్న వెంకన్న ధర్నా ఉపేందర్ ఏదునూరి చిన్న కోటయ్య పర్స వెంకట్ గౌడ్ సురభి శ్రీను పర్స శ్రీను చింతల నరసింహారావు మోటపోతుల







భద్రాచలం బొర్రా కిరణ్ ఉయ్యూరు సతీష్ సురభి నాగేశ్వరరావు గాలిబు సైదులు చింతల సైదులు ఏదునూరి విజయ్ సురబత్తుల అప్పన్న తదితరులు పాల్గొని హస్తం గుర్తు మీద ఓటు వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించడం జరుగుతుంది.

# నాలుగు కొత్త కార్మిక కోడ్ లు అమలు...

## ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

2025 నవంబర్ 21 నుంచి నాలుగు కొత్త కార్మిక కోడ్ లు అమలు లోకి వచ్చాయని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేసి, నాలుగు సమగ్ర కార్మిక కోడ్ లను అమలులోకి తీసుకువచ్చిందని అన్నారు. వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని ప్రదేశ పరిస్థితుల కోడ్ 2020 లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్స్ ప్రకారం ఈపిఎఫ్ వేతనాల నిర్వచనం ఏకరీతిగా అమలులోకి వచ్చిందని అన్నారు. వేతనాలు అంటే బేసిక్ పే, డియర్నెస్ అలవెన్స్ (ణూా), రిటైనింగ్ అలవెన్స్ కలిపి తీసుకోవాలనీ, హౌస్ రెంట్ అలవెన్స్ (ఎ=ూా), బోనస్, ఓవరైమ్ అలవెన్స్, కన్వేయెన్స్ అలవెన్స్, కమీషన్, ఇతర సౌకర్యాల విలువలను వేతనాల నుండి మినహాయించాలని తెలిపారు. అయితే ఈ మినహాయింపులు మొత్తం వేతనంలో 50 శాతం కంటే ఎక్కువైతే, అదనపు భాగాన్ని తిరిగి వేతనాల నిర్వచనంలో కలపాలని అన్నారు.నూతన విధానాల వల్ల ఈపిఎఫ్ కాంట్రిబ్యూషన్ బేస్ పెరుగుతుందని, ఉద్యోగులకు పిఎఫ్ డిడక్షన్ ఎక్కువైనా, రిటైర్మెంట్ సేవింగ్స్ పెరుగుతాయని , యజమానులకు కాంప్లయెన్స్ స్పష్టత వస్తుందని, వేతనాలను కృత్రిమంగా తగ్గించడం కష్టమవుతుందని, ఈ మార్పులు ఉద్యోగుల భవిష్యత్ భద్రతను బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ కార్మిక కోడ్ లు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని, కార్మికుల సంక్షేమం, వ్యాపార సౌలభ్యం మధ్య సమతుల్యతను కాపాడుతూ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని, ఈ కోడ్ ల క్రింద లభించే ప్రయోజనాలను వినియోగించుకోవాలని యజమానులకు, ఉద్యోగులకు వై.డి. శ్రీనివాస్ ఆ ప్రకటనలో సూచించారు.

# ఫిబ్రవరి 22 లోపు ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు సమర్పించాలి...

## – షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం ఖమ్మం జిల్లా సంచాలకులు వెంకటేశ్వర్లు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పద్ధతిలో 5 నెలల పాటు ఉచిత శిక్షణ అందించే ఫౌండేషనల్ కోర్సు ప్రవేశ పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం ఖమ్మం జిల్లా సంచాలకులు ఎస్. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి భోజన, వసతితో కూడిన 5 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన 100 మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు, మైనారిటీ లకు కలిపి 15 శాతం, ఓవరాల్ మహిళలకు 33.3 శాతం, దివ్యాంగులకు ఐదు శాతం చొప్పున రిజర్వేషన్ పాటించడం జరుగుతుందని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండాలని, అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్షకు ష్ట్రజూ:’//ంర్బుుఎఆతీఔశ్రీవ.ఔశీ.ఱఅ వెబ్ సైట్ లో ఫిబ్రవరి 22 లోపు దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9866726277, 7981988667 నెంబర్ నందు సంప్రదించాలని షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం ఖమ్మం జిల్లా సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెన్షనర్ల అరెస్టులు సరికాదు.. వారిని బేషరతుగా విడుదల చేయాలి....

## – ఎస్జిపిఏటి ఖమ్మం జిల్లా శాఖ





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలకై ప్రాతినిధ్యాలు, నిరాహార దీక్షలు,ధర్నాలు చేసినా ప్రభు త్వం నుండి స్పందన లేదు.తమ సమస్య లను గవర్నర్ గారికి నివేదించుకోవాలని పెన్షనర్లు ప్రయత్నిస్తే వారిని అరెస్ట్ చేయడం బాధాకరమని,తక్షణమే అరెస్ట్ చేసిన పెన్షనర్లను బేషరతుగా విడుదల చేయాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ డిమాండ్ చేశారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించేలా తగు చర్యలు సత్వరం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా శాఖ డిమాండ్ చేస్తున్నదని, లేనట్లయితే ఎస్జిపిఏటి ఆధ్వర్యంలో పెన్షనర్లు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్దంగా ఉన్నారని పరిశపుల్లయ్య, రాయలరవికుమార్ తెలిపారు

# ఉపాధ్యాయులకు బాసటగా పెన్షనర్లు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



జాతీయ విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని ఏఐజాక్టో ఆధ్వర్యంలో వేలాదిమంది ఉపాధ్యాయులు ఢిల్లీ బాటపట్టగా, వారికి బాసటగా ఎస్జిపిఏటి ఆధ్వర్యంలో పెన్షనర్లు ప్రదర్శన చేశారు.ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలని,ఎన్ఇపి2020 ఉపసంహరించాలని, పాఠశాలల రద్దు లేదా కలపటాన్ని ఆపాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులకు దూరంగా ఉంచాలని, ఎంఎల్సి ఎన్నికలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల కోరికలను సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పరిశ పుల్లయ్య, రాయలరవికుమార్ ఆధ్వర్యంలో సంఘీభావంగా గురువారం ప్రదర్శన నిర్వహించారు .కార్యక్రమంలోసంఘ భాద్యులు బికృష్ణకుమారి, తాడిఅంజలి, బెల్లం రాధాకృష్ణ, నాగప్రసాద్, సుధాకర్, హుస్సేన్, నారాయణ, వెంట్రామనర్సయ్య, వెంకటేశ్వర్లు, అంజన్రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇరు గ్రామాలకు విద్యుత్ అంతరాయం - ఏఈ రవితేజ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి, వి ఎం బంజర గ్రామాలలో నేడు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని విద్యుత్ అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పెనుబల్లి టౌన్ ఫీడర్ సత్తుపల్లి రోడ్ లో రోడ్ క్రాసింగ్ ఫోల్స్ ఏర్పాటు దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఇరు గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని పెనుబల్లి సెక్టార్ ఏఈ రవితేజ విజ్ఞప్తి చేశారు.

సూర్య

శుక్రవారం 06, ఫిబ్రవరి 2026

# కమ్యూనిస్టు కూటమి గాలి వీస్తోంది

- ప్రజా శ్రేయస్సే మా ధ్యేయం
- సీట్ల పంపిణీలో సమన్యాయం పాటించాం
- జనరల్ స్థానాల్లో కూడా ఎస్సీలను నిలిపాం
- సిపిఐ కూటమి అభ్యర్థులను గెలిపించండి
- విలేకరుల సమావేశంలో కూనంనేని





కొత్తగూడెం , సూర్య (మేజర్ న్యూస్).–ప్రస్తుత కార్పోరేషన్ ఎన్నికల్లో కమ్యూనిస్టు కూటమి గాలి వీస్తోందని, 60 డివిజన్ల వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని, ఎక్కడ చూసినా ఎరుపు, పసువు, నీలి జెండాల రెపరెపలు కనివిందు చేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో గురువారం దళిత సంఘాల ఐఖ్య సంఘటిత వేదికతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా శ్రేయస్సే తమకు ధ్యేయమని, తమకు పదవులు, అధికారం ముఖ్యం కాదన్నారు. కార్పోరేషన్ సాధించుకోవడం ద్వారా తన చిరకాల స్వప్నం సాకరమైందని, తద్వార పాల్వంచ నుండి సుజాతనగర్ వరకు అనూహ్యామైన అభివృద్ధి జరగనుందని, పరిశ్రమలు రానున్నాయని, ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజల జీవనవిధానం మెరుగు పడుతుందని చెప్పారు. ఇప్పటికే రూ.100 కోట్ల నిధులు వచ్చాయని, వాటితో కార్పోరేషన్ వ్యాప్తంగా అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుపాటు విషయంలో సమన్యాయం పాటించామని, జనరల్ స్థానాల్లో సైతం ఎస్సిలను నిలిపామని, బిసి, మైనార్టీలకు సముచిత గౌరవం దక్కిందన్నారు. ఇది అందరి ఎర్రజెండా అని, ఈ ఎర్రజెండాను గెలిపించుకోవడం ద్వారా అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. సిపిఐ, టిడిపి, దళిత సంఘాల ఐఖ్య సంఘటి వేదిక కలిసి కష్టపడి పనిచేసి తమ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్కు మనకు ఎలాంటి వైరం లేదని, సీట్ల సర్దుబాటు విషయంలో సంఖ్యా పరమైన సమస్య తలెత్తడంతో సిపిఐ కూటిమి 60 సీట్లలో పోటీకి వెళ్లిందన్నారు. విధాన పరమైన విధానాల వల్లే విడివిడిగా పోటీ చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా కలిసే ఉన్నామని స్పష్టం చేశారు. తాము అధికారం కోసం కక్కుర్తి పడే వారమైతే ఎప్పుడో మంత్రులమయ్యే వారమని, ఎర్రజెండా నేతలు ప్రధాని పదవిని సైతం ప్రజల కోసం ప్రక్కకు పెట్టారని చెప్పారు. ప్రభుత్వం మాదే, ఎంఎల్ఎ ది ఏముందిలే అంటూ కొందరు అంటున్నారని, మరి ఎంఎల్ఎ బాధ్యలు ఎంటో తెలియదా అని అన్నారు. కమ్యూనిస్టులది ఏముందిలే అనడటం అవివేకం అని, ప్రజా స్వామ్య ప్రభుత్వంలో ఎవరి పనులు వారివే అని గుర్తు చేశారు. 12వ వార్డు అభ్యర్దిని నాగలక్ష్మీ, 13వ వార్డు అభ్యర్థిని పి.ఇందిరా ప్రియదర్శిని, 15వ వార్డు అభ్యర్థిని కె సాహితి ఎన్నికల గుర్తు కంకి కొడవలికి ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కూసపాటి శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, రత్నకుమారి, మేదిని లక్ష్మీ, బొంకూరి వరమేష్, ఇటికల మొగిలి, దాసరి సారధి, ఎర్ర కామేష్, మాతంగి సంతోష్, పీక కృష్ణ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐలో 50 కుటుంబాలు చేరిక

**– సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడాలి**

**– ఎంఎల్ఎ కూనంనేని**

కొత్తగూడెం : కొత్తగూడెం , సూర్య (మేజర్ న్యూస్).– భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) లో బుధవారం ప్రకాష్ నగర్కు చెందిన 50 కుటుంబాల వారు చేరారు. పల్లపు సాగర్, పల్లవు విజయ్ కుమార్, బోదాసు రామ్ ప్రసాద్, ఆధ్వర్యంలో చేరిన వారికి ఎంఎల్ఎ కూనంనేని ఎర్రకుండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో చేరిన వారు ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని, వందేళ్ల పాటు ప్రజల కోసం పోరాటాలు చేస్తుంది కమ్యూనిస్టులే అన్నారు. జరగనున్న కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని చెప్పారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎంఎలి కూనంనేని చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై సిపిఐలో చేరినట్లు తెలిపారు. ఆయన సారధ్యంలో ముందుకు సాగుతామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్



మణుగూరు ఆర్ సి ; మణుగూరు జెడ్పీ హైస్కూలు ప్రాంగణంలో పినపాక నియోజకవర్గ స్థాయి సి ఎం కప్ పోటీలను సమితిసింగారం పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు,ఎం ఈ ఓ లు నాగయ్య, రాజారావు, వార్డు సభ్యులు ఎస్కే రహీం పాషా, ఉకే కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎ ఎం చారీ, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ మరియు మండల అధికారులు క్రీడాకారులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా...





**– 14వ డివిజన్ సీపీఐ అభ్యర్థి సుధాకర్**

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 14వ డివిజన్ సీపీఐ పార్టీ అభ్యర్థి సుధాకర్ విజయాన్ని కాంక్షిస్తూ ముఖ్య కార్యకర్తలతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... ప్రజాబలం, ధనబలం మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజల అశీస్సులతో పోటీ చేస్తున్నానని, తన గుర్తు ఐన కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కొత్తగూడెం కార్పొరేషన్ 14 వ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలంటే సీపీఐ పార్టీ అభ్యర్థి ఐన తనను గెలిపించాలని, అవకాశం ఇస్తే. అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేసారు.సీపీఐ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థుల కంటే ప్రచారంలో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్).– ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ముత్తాపురం సర్పంచ్ కల్తీ రాధా మండల పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముత్తాపురం నుండి పెద్దతోగువరకు రహదారి నిర్మాణం చేయాలని, గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, స్త్రీ శక్తి భవనాన్ని నిర్మించాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.



# కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగరాలి

- సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమిని గెలిపించండి
- ఓట్ల కోసం మోసగాళ్లు వస్తున్నారు జాగ్రత్త
- పూటకో పార్టీ మారే కంత్రీల మాటలు నమ్మకండి
- కమ్యూనిస్టుల గెలుపుతో అభివృద్ధి వేగవంతం
- కూనంనేని







కొత్తగూడెం : ఈ ఎన్నికల్లో ఘనం విజయాన్ని సాధించి కొత్తగూడెం కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగురవేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎలి కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన 57 డివిజన్ అభ్యర్ధి సహేరా మహ్మద్, 56 విడిజన్ అభ్యర్ధి గడ్డం శాంతిప్రియ, 55 డివిజన్ అభ్యర్ధి చల్లా భాస్కర్ రావు, 28వ డివిజన్ అభ్యర్ధి కోలపూరి ధర్మరాజు, 29వ డివిజన్ అభ్యర్ధి మాచర్ల శ్రీనివాస్, 30వ డివిజన్ అభ్యర్ధి బ్యాండు దుర్గ, 52వ డివిజన్ అభ్యర్ధి బానోత్ కళావతి, 53వ డివిజన్ అభ్యర్ధి బండి నర్సింహారావు, 54వ డివిజన్ అభ్యర్ధి పల్లపోతు భాగ్యలక్ష్మీ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమిగా పోటీలో ఉన్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎంఎల్ ఏగా గెలిచిన ఈ రెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద ఎత్తున నిధులను తీసుకొచ్చి సమగ్రాభివృద్ధిని చేస్తామన్నారు. సిపిఐ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయడమంటే తనకు ఓట్లు వేసినట్లే అని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించినట్లుగానే ఈ కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా గెలిపించాలని, తద్వారా మరింత అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండే సిపిఐకి ప్రజా సమస్యలపై ఎక్కువ అవగాహన ఉంటుందని, అలాంటిది మన అభ్యర్థులే కార్పోరేటర్లుగా ఉండటం ద్వారా ప్రజలకే మేలు చేకూరుతుందని, కంకి కొడవలి గుర్తుకు ఓట్లు వేసి సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల సమయంలో పూటకో పార్టీ మారుతూ, నిమిషానికో కండువా కప్పుకునే కంత్రీగాళ్లు మీ వద్దకు వస్తుంటారని, కళ్లబొల్లి మాటలు చెప్పిన ఓట్లు దండుకుని ముఖం చాటేస్తారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ప్రలోబాలకు లొంగకుండా మంచివారైన సిపిఐ కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎంఎలిది ఏముందిలే, సిపిఐకి ఏముందులే అంటూ కొందరు ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని, తామేప్పుడూ ఎవ్వర్నీ విమర్శించలేదని హితవు పలికారు. కాంగ్రెస్తో సీట్ల సంఖ్య సర్దుబాటు కాని కారణంగా సిపిఐ కూటమి 60డివిజన్ల వ్యాప్తంగా పోటీలో ఉందని, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు, అభిష్టాల మేరకు ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

**- అనూహ్య స్పందన :**

డివిజన్ల వ్యాప్తంగా సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తోంది. కూనంనేని ప్రచార రథానికి చుట్టూ పెద్ద ఎత్తున ప్రజల గుమిగూడుతూ సిపిఐ జిందాబాద్, ఎన్నికల గుర్తు కంకికొడవలికే మా ఓటు అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయన వద్దకు వచ్చిన పలు విషయాలను చర్చిస్తూ తామంతా పాత కాంట్రెడ్ల కుటుంబీకులమే అంటూ చెబుతూ మీకే ఓటు వేస్తామని మాటిస్తున్నారు. ఈ ప్రాంతాలన్నీ అప్పట్లో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన కాలనీలే అని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో కూనంనేని మరింత ఉత్సాహంతో ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ప్రజానాట్యమండలి కళాకారుల డప్పువాయిద్యాలు, స్టెప్పులు ప్రచారానికి చైతన్యాన్ని ఇస్తున్నాయి. ఈ ప్రచార కార్యక్రమాల్లో కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, దుర్గరాశి వెంకన్న, చలిగంటి శ్రీనివాస్, వైఉదయ్ భాస్కర్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, నెరేళ్ల రమేష్, మునిగడవ వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, వంగా వెంకట్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ఎర్రజెండాతో మమేకమై పనిచేశా

- కొత్తగూడెం ప్రాంతంలో అనేక ఉద్యమాలు, పోరాటాల్లో పాల్గొన్న
- ప్రజా సమస్యల సాధన కోసం జైలుకు సైతం వెళ్లాం
- **55వ డివిజన్ సిపిఐ పార్టీ అభ్యర్థి చల్లా భాస్కర్**




కొత్తగూడెం, సూర్య ( మేజర్ న్యూస్)-ప్రజా సమస్యలే జీవిత లక్ష్యంగా చేసుకుని,చెరగని ముద్ర వేసుకున్న "చల్లా కుటుంబం".చల్లా శకుంతల -- చల్లా భాస్కర్ అన్న దంపతులు గెలుపు--ఓటమిని సైతం లెక్క చేయకుండా,నాటి నుంచీ నేటి వరకు ప్రజల మధ్యే ఉంటూ నిరంతరం సేవ చేస్తూ వస్తున్నారు.చదువు కొనే పిల్లలకు సర్టిఫికెట్లు వారి ఇంటికే తెచ్చి ఇవ్వడం,ఏ సమయమైనా పోలీస్ స్టేషన్ పనులు చేయించి పెట్టడం,ప్రజా సమస్యల పరిష్కారానికే తమ జీవితాన్ని అంకితం చేయడం వారి ప్రత్యేకత.గతంలో ప్రజల ఆశీర్వాదాలతోఈ ప్రాంతం నుండి ప్రజాప్రతినిధిగా విజయం సాధించి,ఇంటింటికీ తిరుగుతూ సేవ చేసిన కుటుంబం చల్లా కుటుంబం.ఈ ప్రాంతం ఎప్పుడూ ఎర్రజెండా పోరాటాలకు ముందుండే ప్రాంతం.కమ్యూనిస్టు భావజాలంతో నిబద్ధత కలిగిన అనేక కార్యకర్తలు ఉన్న ఈ ప్రాంతం నుండి ఈసారి మీ ముందుకు వస్తున్నా మంటున్నారు చల్లా భాస్కర్ అన్న.ఎలాంటి ప్రజాసేవ చేయకుండా,ప్రజలతో సంబంధాలు లేకుండా,ఎన్నికల సమయంలో అకస్మాత్తుగా వచ్చి అవకాశం ఇవ్వమని అడగడం కాదని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.మన ప్రజల మనిషిగా,మన కుటుంబ సభ్యుడిలా,మన మధ్యే ఉండి పెరిగిన వ్యక్తిగా ఒక అవకాశం కోరుతున్నాడు.ఎలాంటి పదవి లేకపోయినా ఇంత నిజాయితీగా సేవ చేసిన వ్యక్తికి ఒక అవకాశం ఇస్తే మరింత అంకితభావంతో పనిచేస్తాడనే నమ్మకం మనందరికీ ఉంది.కొత్తగూడెం కార్పొరేషన్ అయిన తర్వాత మొట్టమొదటిసారి జరిగే ఈ ఎన్నికల్లో ఎర్రజెండాలు అత్యధిక మెజార్టీతో ఎగరాలని,కంకి కొడవలిలి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భాస్కర్ అన్నను ఘనవిజయం వైపు నడిపించండని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.55వ డివిజన్ కుటుంబ సభ్యులందరూ ఆలోచించి ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాం.





## తొమ్మిదో వార్డ్ అభ్యర్థి వాడి లక్ష్మి గారిని గెలిపించండి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



పాల్వంచ,సూర్య( మేజర్ న్యూస్ )కొత్తగూడెం-పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ వార్డులో కొత్తగూడెం శాసనసభ్యులు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు వార్డు పరిధిలోని గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తెలుగుదేశం పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కామ్రేడ్ వాడె లక్ష్మి కంకి కొడవలిలి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు లినోముల రామిరెడ్డి, జాకీర్ హుస్సేన్, సల్ల లక్ష్మీనారాయణ, నిమ్మల రాంబాబు, వైఎస్ గిరి అభ్యర్థి లికామ్రేడ్ వాడె లక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 06, ఫిబ్రవరి 2026

# నేటి నుండి ఒడిశా లో బీఎంఎస్ జాతీయమహాసభలు



**– ఏ బి కే ఎం ఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య( మేజర్ న్యూస్ )= భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) అఖిల భారత మహాసభలు ఈనెల 6, 7, 8 తేదీలలో ఒడిశా రాష్ట్రం పూరి నగరంలో మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఏ బి కే ఎం ఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ తెలిపారు. బుధవారం కొత్తగూడెంలోని బీఎంఎస్ కార్యాలయంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యూనియన్ నాయకులు టి.ఎస్. పవన్ కుమార్, రామ్ సింగ్, జి.వి. కృష్ణారెడ్డి, మొగిలి పాక రవి ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా సుమారు 2,500 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరుకానున్నారని తెలిపారు. సింగరేణి నుంచి ఐదుగురు ప్రతినిధులు, అలాగే తెలంగాణ రాష్ట్రం నుంచి 100 మందికి పైగా జిల్లా కార్యదర్శులు, నాయకులు ఈ మహాసభల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. ఈ మహాసభలను కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవియా ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా 12 దేశాలు, బ్రిక్స్ దేశాల నుంచి ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరుకానున్నారని వివరించారు. అంతర్జాతీయ ప్రతినిధులతో కూడిన సమావేశాన్ని ఒడిశా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మహాసభల్లో దేశవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.21,000గా ఉన్న ఈఎస్ఐ వేతన పరిమితిని రూ.40,000 వరకు పెంచాలని, అలాగే ఇతర సంక్షేమ పథకాల సీలింగ్‌ను కూడా పెంచాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక చట్టాలపై కూడా మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్, నాగప్రసాద్, లీలా కృష్ణ, బాలకృష్ణ, ఠాగూర్, శ్యాంసుందర్, కాసర్ల మోహన్, ఉదయ్, ధారావత్ నాగేశ్వరరావు, రాజేష్, ఆత్రేయ, వీర కుమార్, సుధాకర్, రాజేష్, శైలేష్, భూపతి రావు, శ్రవణ్, చంద్రశేఖర్, వడ్డీ కాసులు, బి రవి, బిక్కి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు

**– పేదోడి ఇల్లు కంటే 'కాళేశ్వరం' కమిషన్లే ముఖ్యం**





అశ్వారావుపేట టౌన్ , మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన భారీ రోడ్ షోలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు.

– కమిషన్ల కక్కుర్తితోనే ఇళ్ల నిర్మాణం నిర్లక్ష్యం

ప్రచార సభల్లో మంత్రి మాట్లాడుతూ... "గత పాలకులు పేదవాడి ఆత్మగౌరవమైన ఇల్లు కట్టించడం కంటే, తమ జేబులు నింపుకోవడానికే మొగ్గు చూపారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇచ్చారు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళు కేటాయించినట్లు గుర్తుచేశారు.

– దొరల పాలన వర్సెస్ పేదల పాలన

నాడు వరి వేస్తే ఉరే అన్న దొరల పాలన చూశాం.. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు.

– ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు

అశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. రూ. 230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సర్వే నంబర్ 911, 1228 వంటి దశాబ్దాల నాటి భూ సమస్యలను పరిష్కరించే బాధ్యత రెవెన్యూ మంత్రిగా తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.

– మొన్నటి ఫలితాలే రిపీట్ అవుతాయి

అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికే 'తీపి కబురు' అందించిన అశ్వారావుపేట, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనానికి నాంది పలకబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను, మిత్రపక్షమైన సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షాలకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.

## దంతెల బోర పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల మరియు పలకల పంపిణీ.



పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్ )– దంతెలబోర ప్రాథమికోన్నత పాఠశాల లో ఎర్ర బోరు నుంచి వచ్చే పిల్లలకు పలకలు , నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెంపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమికోన్నత పాఠశాల దంతెల బోర నకు ఎర్ర బోరు గ్రామం నుండి వచ్చే విద్యార్థులు పలకలు, నోటు పుస్తకాలు , పెన్సిల్లు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయుల సహకారంతో గురువారం 25 మంది పిల్లలకు నోటు పుస్తకాలు ,పలకల ను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దంతెల బోర గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ ,ఉపసర్పంచ్ తటుకుల మల్లికార్జున్ రావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే విద్యా వైద్య సౌకర్యాలు బాగుండాలని ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయులకు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా తన వంతు సహకారంగా అవసరమైన విషయాలు తెలియజేస్తే సహకరిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యాదగిరి, రామేశ్వరి, ఈరు, భీము, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి గోదావరి ఇసుక ప్రత్యేక్షం

లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– లక్ష్మీదేవి పల్లి మండలం లోతువాగు గ్రామ పంచాయతీ జయ శంకర్ కాలనీ రోడ్డుపై టిప్పర్ లారీ లో తరలించే ఇసుక ప్రత్యక్షం కావడంతో స్థానిక ప్రజలు ఆశ్చర్యనికి గురయ్యారు. ప్రజలు నడిచే దారి మూసే విధంగా ఇసుక వేయడం తో గ్రామ ప్రజలు అగ్రహిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో పోలీస్ అధికారులు అక్రమ ఇసుక వాహనాల తనిఖీ చేపడుతున్నరానే సమాచారం తెలుసుకున్న లారీ డ్రైవర్ ఇసుక ను కాలనీ రోడ్డు పై అన్లోడ్ చేసి ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. ఇసుక కుప్పను తొలగించి రోడ్డు మార్గాన్ని సరిచేయాలనీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

